జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 133 | హైదరాబాద్, జులై 27 గురువారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# మహోగ్ర గోదావరి..

## భద్రాచలం వద్ద 47 అడుగులు దాటి ప్రవాహం..!



భద్రాచలం: గోదావరి నది మహోగ్ర రూపం దాలుస్తున్నది. భారీ వర్షాలకు పరీవాహక ప్రాంతాలతో పాటు ఎగువ ప్రాంతాల నుంచి భారీగా నదిలోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. భద్రాచలం వద్ద గోదావరి 48 అడుగుల మేర ప్రవహిస్తున్నది. మధ్యాహ్నం 44 అడుగులు దాటగా.. అధికారులు తొలి ప్రమాద హెచ్చరిక జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం 48 అడుగులకు చేరితో రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.పరిసర ప్రాంతాల్లో ఇంకా భారీ వర్షాలు కొనసాగుతున్నందున ఇంకా గోదావరిలో ఇంకా ప్రవాహం పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. 53 అడుగులకు చేరితే మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు. గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఇప్పటికే ఆలయ పరిసరాల్లోకి వరద నీరు చేరింది. అన్నదాన సంత్రంలోకి వాన నీరు వచ్చింది. వరద నేపథ్యంలో అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. గంటలు గడిచే కొద్దీ నదిలో ప్రవాహం పెరుగుతున్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.మరో వైపు భద్రాద్రి జిల్లాలో భారీ వర్షం కురిసింది. అత్యధికంగా పినపాక మండలం కరకగూడెంలో 22 సెంటీమీటర్ల వర్షాపాతం రికార్డయ్యింది. ములకలపల్లి మండలంలో వాగుతుండగా మహిళ గల్లంతయ్యింది. ఆమె కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

### మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

వరద ఉధృతి అంతకంతకు పెరుగుతుండడంతో భద్రాచలం వద్ద అధికారులు తొలి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మధ్యాహ్నం 3 గంటలకు 44.4 అడుగులకు నీటిమట్టం చేరింది. మరో రామాలయంతో పట్టణంలోని లోతట్టు ప్రాంతాల్లోకి వరద నీరు చేరుతున్నది. ఆలయం సత్రంలోకి వరద నీరు చేరింది. ప్రస్తుతం వర్షాలు కొనసాగుతున్నందున ఇంకా గోదావరిలో వరద ఉధృతి పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. గోదావరిలో 48 అడుగులకు చేరితే రెండో ప్రమాద హెచ్చరిక, 53 అడుగులకు చేరితే మూడో ప్రమాద జారీ చేస్తారు. వరదల నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు అధికారులను అప్రమత్తం చేశారు.

# ఏ క్షణమైనా శ్రీరాంసాగర్ గేట్లు ఎత్తే అవకాశం..!

**అప్రమత్తంగా ఉండాలని పరీవాహక ప్రజలకు హెచ్చరిక జారీ..!**



నిజామాబాద్ : ఎగువన మహారాష్ట్రతో పాటు నిజామాబాద్ తదితర ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నిండుతుండడంతో ప్రాజెక్ట్ గేట్లను ఎత్తడానికి అధికారులు సిద్ధమవుతున్నారు. అతిభారీ వర్ష సూచన కారణంగా ఏక్షణం లోనైనా ప్రాజెక్ట్ వరద గేట్లు ఎత్తి గోదావరి నదిలోకి నీటిని వదిలే అవకాశం ఉందని ప్రాజెక్ట్ డ్యాం సైట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వెల్లడించారు. రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. పరివాహక గ్రామాలలో దండోరా వేయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నదీ పరీవాహక ప్రాంతంలోకి పశువులు, గొర్రెలు, మత్స్య కార్మికులు, రైతులు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రకటించారు.

# 60 ఏళ్ల అద్భుతం..

**అరుదైన రికార్డును సొంతం చేసుకున్న ఉత్తర తెలంగాణ వరప్రదాయని**



ఉత్తర తెలంగాణ వరప్రదాయని శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ మరో అరుదైన రికార్డు సొంతం చేసుకుంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో సాగుకు ఆధారంగా ఉన్న శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నేటితో 60 వసంతాలు పూర్తి చేసుకుంది. 1963 జులై 26న నాటి భారత ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నిజామాబాద్ జిల్లాలోని పోచంపాడు వద్ద శంకుస్థాపన చేసి. దీనిని ఒక ఆధునిక దేవాలయంగా అభివర్ణించారు. 1978లో ప్రాజెక్టు పూర్తికాగా అప్పటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి ప్రారంభించారు. 1984లో ప్రధానమంత్రి ఇందిరాగాంధీ, సీఎం ఎన్టీఆర్‌లు ఎస్సారెస్పీ రెండో దశకు శంకుస్థాపన చేశారు. 2009లో కాంగ్రెస్ సర్కారు హయాంలో ప్రాజెక్టు పైన నెహ్రూ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్ 18 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో 112 టీఎంసీల నీటినిల్వ సామర్థ్యంతో నిర్మించారు. పూడిక కారణంగా ఇది 90.313 టీఎంసీల నీటి నిల్వకు పడిపోయింది. ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు కాకతీయ, సరస్వతి, లక్ష్మి, వరద కాల్వలను అందుబాటులోకి తెచ్చారు. నిజామాబాద్‌తో పాటు ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు ప్రాణధారగా నిలిచింది ఈ ప్రాజెక్టు. 60 ఏళ్లుగా ఉత్తర తెలంగాణలోని ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాలకు సాగు, తాగు నీరు అందిస్తోంది శ్రీరాంసాగర్ ప్రాజెక్టు. 1983లో టీడీపీ సర్కారు హయాంలో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జల విద్యుదుత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దాని నిర్మాణం 1988లో పూర్తి కాగా.. ఆయనే ప్రారంభించారు.60 వసంతాల వేడుకల్లో భాగంగా ప్రాజెక్టు వద్ద ఈ రోజు రాష్ట్ర రోడ్డు, భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి జలహారతి ఇచ్చారు . శ్రీరాంసాగర్ సాగర్ ప్రాజెక్టు నుంచి ఖరీఫ్ పంటలకు నేటి నుంచి సాగు నీటిని విడుదల చేయనున్నారు. కాకతీయ కాలువ ద్వారా ఎల్ఎండీకి రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి నీటిని విడుదల చేయనున్నారు. నీటి విడుదల నేపథ్యంలో విద్యుత్ ఉత్పత్తికి జెన్ కో సిద్ధమైంది. ఇదిలా ఉండగా.. భారీగా కురిసిన వర్షాల వల్ల శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద ఉధృతి కొనసాగుతోంది.

## అవిశ్వాస తీర్మానానికి అనుమతి ఇచ్చిన స్పీకర్ ఓం బిర్లా




న్యూఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఆగస్టు 11వ తేదీన ముగియనున్న విషయం తెలిసిందే. ఇక ఇవాళ లోక్‌సభలో విపక్ష పార్టీలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చించేందుకు కేవలం 13 రోజులు(వర్కింగ్ డేస్) మాత్రమే ఉన్నాయి. అయితే పద్ధతి ప్రకారం అవిశ్వాస తీర్మానంపై చర్చను షెడ్యూల్ చేసేందుకు లోక్‌సభ స్పీకర్ 10 రోజులు సమయాన్ని తీసుకునే వీలుంది. బీఆర్ఎస్ ఎంపీ నామా నాగేశ్వరరావుతో పాటు కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గగోయ్.. కేంద్రంపై అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చారు. సుమారు 50 మంది ఎంపీలు ఆ నోటీసులపై సంతకాలు చేసినట్లు తెలుస్తోంది. లోక్‌సభ, రాజ్యసభల్లోనూ మణిపూర్ అంశంపై రభస కొనసాగింది. రెండు సభలను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. మధ్యాహ్నం 12 గంటల తర్వాత సమావేశమైన లోక్‌సభలో.. స్పీకర్ ఓం బిర్లా .. అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టేందుకు అనుమతి ఇచ్చారు. అవిశ్వాస తీర్మానాన్ని గగోయ్ సభలో ప్రవేశపెట్టారు. దానికి స్పీకర్ స్పందిస్తూ త్వరలో చర్చ తేదీ, సమయాన్ని వెల్లడించనున్నట్లు చెప్పారు.మణిపూర్ అంశంపై చర్చకు సిద్ధమే అని కేంద్రం అంటోంది, కానీ చర్చను తీసుకురావడం లేదని కాంగ్రెస్ ఎంపీ కే సురేశ్ తెలిపారు. ప్రధాని మోదీ సభకు రావడం లేదని, ఆయన తన చాంబర్‌లో కూర్చుంటున్నారని, కేవలం మీడియాతో మాత్రమే మాట్లాడుతున్నారని ఎంపీ సురేశ్ ఆరోపించారు. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు తమ వద్ద కావాల్సిన సంఖ్యా బలం ఉందన్నారు.

## వైద్యారోగ్య శాఖలో కొలువుల జాతర..

**1520 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల**




హైదరాబాద్: తెలంగాణ వైద్యారోగ్య శాఖలో కొలువుల జాతర కొనసాగుతోంది. మెడికల్ విభాగంలో విద్యను అభ్యసించి ఉద్యోగం కోసం వేచి చూస్తున్న అభ్యర్థులకు తీపికబురు చెప్పింది తెలంగాణ వైద్యారోగ్య శాఖ. వైద్య శాఖలోని పలు విభాగాలు ఇప్పటికే ఉద్యోగ భర్తీ చేయగా మరోసారి ఉద్యోగ భర్తీకి నోటిఫికేషన్ వచ్చింది. ఈ శాఖలో మరో 1520 పోస్టులను భర్తీ చేయనున్నట్టు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ప్రకటించింది . ఇప్పటికే 1800 లకు పైగా నర్సింగ్ సిబ్బంది, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం.. తాజాగా కుటుంబ, ఆరోగ్య సంక్షేమ శాఖ విభాగంలో ఖాళీగా ఉన్న మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయనున్నట్టు స్పష్టం చేసింది.మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు ఎంహెచ్‌ఎస్‌ఆర్ ద్వారా ఈ పోస్టులను భర్తీ చేయనున్నట్టు పేర్కొంది. ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 19 వ తేదీ వరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. వైద్య ఆరోగ్యశాఖ నోటిఫికేషన్ పై ట్విట్టర్లో మంత్రి హరీష్ రావు సంతోషాన్ని వ్యక్తం చేశారు .అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పార్లమెంట్ సభ్యులకు విప్ జారీ చేసిన బీఆర్ఎస్



ఢిల్లీ: పార్లమెంట్ సభ్యులకు భారత రాష్ట్ర సమితి విప్ జారీ చేసింది. గురు, శుక్రవారాల్లో సభ్యులు హాజరుకావాలని ఆదేశించింది. లోక్‌సభ ముందుకు ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లు రానున్న నేపథ్యంలో విప్ జారీ అయ్యింది. బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయాలని ఎంపీ బీబీ పాటిల్ విప్ జారీ చేశారు. ఢిల్లీలో ప్రభుత్వ అధికారుల నియంత్రణ విషయంలో తీసుకువచ్చిన వివాదాస్పద ఆర్డినెన్స్ స్థానంలో బిల్లును తెచ్చేందుకు మంగళవారం మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆర్డినెన్స్‌ను నిరసిస్తూ నరేంద్ర మోదీ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. అయితే, కేంద్రం తీసుకువచ్చిన ఆర్డినెన్స్ పార్లమెంట్‌లో ఆమోదం పొందకపోతే ఆర్డినెన్స్ రద్దవుతుంది. మళ్లీ పార్లమెంట్ సమావేశాల తర్వాత మరోసారి తిరిగి ఆర్డినెన్స్‌ను జారీ చేసే అవకాశం ఉంటుంది. దేశ రాజధాని ఢిల్లీలో ఐఏఎస్ అధికారులు సహా ఉన్నతస్థాయి అధికారుల బదిలీలు పోస్టుల అధికారం స్థానిక ప్రభుత్వానికే ఉంటుందంటూ ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. అయితే, ఆ తర్వాత 'ఢిల్లీ గవర్నమెంట్ ఆఫ్ నేషనల్ క్యాపిటల్ టెరిటరీ (సవరణ) బిల్లు' ఆర్డినెన్స్‌ను జారీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, ఢిల్లీపై అధికార ఆమ్ ఆద్మీ పార్టీ మండిపడుతున్నది. పార్లమెంట్‌లో ఆర్డినెన్స్ చట్టంగా మారనున్న నేపథ్యంలో బిల్లును వ్యతిరేకించాలని ఆమ్ ఆద్మీ పార్టీ నేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పలు పార్టీల అధినేతలను కలిశారు. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సైతం కలిసి బిల్లును వ్యతిరేకించాలని కోరారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ పార్టీ ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా ఓటు వేయాలని ఎంపీలకు విప్ జారీ చేసింది.

జై భీమ్




రిజర్వేషన్స్ కావాలా....?
జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కావాలా....?
ఆలోచించండి!
- 1951 లో ఇండియా జనాభ 37 కోట్లు
- 2021 ఇండియా జనాభా 139 కోట్లు
- 2016 లెక్కల ప్రకారం నేషనల్ శాంపిల్ సర్వే (NSSO ) వారు కులాల జనాభా నిష్పతి BC 41% ,SC 20%, ST 9%, OC 30%
- ప్రస్తుతం అనుభవిస్తున్న రిజర్వేషన్స్ BC 27%, SC15.5%, ST 7.5%, OC 50%

ఆలోచించండి!
రిజర్వేషన్ కావాలా? రిప్రజెంటేషన్ కావాలా?
జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ కావాలని ప్రతిపాదిస్తుంది
పూలే అంబెడ్కర్ రాజ్యాధికార సమితి

## రాధాకృష్ణమూర్తి కుటుంబాన్ని పరామర్శించిన కౌన్సిలర్ మల్లాది వాసు సవిత



మధిర, జూలై 26 ప్రజాపాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో ఆర్యవైశ్య నాయకులు, చంద్రిక మెడికల్ అధినేత ఇరుకుల్ల రాధాకృష్ణమూర్తి ఇటీవల మృతి చెందిన విషయం విధితమే. బుధవారం వారి కుటుంబాన్ని 9, 10 వార్డు కౌన్సిలర్లు మల్లాది వాసు సవిత పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అండర్ డ్రైనేజ్ సిసి రోడ్డు ప్రారంభించిన చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్స్



ఇబ్రహింపట్నం జూలై తేది 26 ప్రజాపాలన ప్రతినిది :ఆదిభట్ల మున్సిపాలిటీ 9వ వార్డులో 11 లక్షల బడ్జెట్తో సిసి రోడ్డు అండర్ కవర్ డ్రైనేజ్ పనులను ప్రారంభించిన వార్డు కౌన్సిలర్ మర్రి నిరంజన్ రెడ్డి ఈ కార్యక్రమంలో చైర్మన్ కొత్త ఆర్థిక వైస్ చైర్మన్ కోరే కళమ్మ జంగయ్య పల్లె రజినీకాంత్ గౌడ్ పల్లె సతీష్ గౌడ్ మాజీ వార్డు మెంబర్ చేగురి కమలమ్మ ఎమ్మెన్నార్ యువసేన సభ్యులు శివ సింగర్ మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం వార్డులో పర్యటించిన మర్రి నిరంజన్ రెడ్డి వార్డు సభ్యుల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## ముత్యందార జలపాతంలో చిక్కుకున్న పర్యాటకుల పరిస్థితిపై ఆరా



వరంగల్: ములుగు జిల్లా వెంకటాపురం మండలం వీరభద్రవరం గ్రామ సమీపంలోని ముత్యందార జలపాతంలో 84మంది పర్యాటకులు చిక్కుకున్నారు. కాగా అడవిలో చిక్కుకున్న పర్యాటకుల పరిస్థితిపై జిల్లా కలెక్టర్, ఎస్పీతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఫోన్లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తక్షణ సహాయచర్యలు చేపట్టి, పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పర్యాటకులంతా క్షేమంగానే ఉన్నారని బాధిత కుటుంబసభ్యులు ధైర్యంగా ఉండాలని మంత్రి ఎర్రబెల్లి విజ్ఞప్తి చేశారు. అడవిలో చిక్కుకున్న పర్యాటకుల పరిస్థితిపై మంత్రి సత్యవతి రాథోడ్స్పందించారు.జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఫోన్ చేసి పరిస్థితులపై మంత్రి ఆరా తీశారు.వరద ధాటికి అడవిలో చిక్కుకున్న పర్యాటకులను గ్రామానికి చేర్చేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో అధికార యంత్రాంగం కదిలింది. పోలీసులు, రెస్క్యూ టీమ్లు సంఘటన స్థలానికి చేరుకోవడానికి చర్యలు చేపట్టారు. ముత్యంధార జలపాతం చూసి తిరిగి వస్తుండగా అడవి మధ్యలో ఉన్న వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో వాగు దాటలేక అటవీలో చిక్కుకుపోయిన 84మంది పర్యాటకులు చిక్కుకున్నారు. ఎప్పటికప్పుడు ఘటనపై సమీక్షిస్తూ అధికారులను మంత్రి సత్యవతి రాథోడ్ అప్రమత్తం చేస్తున్నారు. ఎవరూ ఆందోళన చెందవద్దని పర్యాటకులు సురక్షితంగానే ఉన్నారని మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు.

## మత్తు పదార్థాలను అరికట్టాలి

**సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ జి. రవినాయక్**

**అధికారులతో సమీక్షించిన కలెక్టర్ రవి నాయక్**

మహబూబ్నగర్ (కలెక్టరేట్) జూలై 26 : మత్తు పదార్థాలను అరికట్ట డంలో ప్రతీ ఒక్కరు కృషి చేయాలని కలెక్టర్ జి. రవినాయక్ అన్నారు. బుధవారం ఆయన తన చాంబర్లో నిర్వహించిన మత్తు పదార్థాల నివార ణ జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో మాట్లాడుతూ గాంజా ఇతర మత్తు పదార్థాల వల్ల యువత పాడైపోవడమే కాకుండా కుటుంబాలు సైతం ఎన్నో ఇబ్బందులకు గురవుతాయని పేర్కొన్నారు. ఇందు వల్ల జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లో గాంజా, మత్తు పదార్థాల రవాణా, సరఫరా, వంటివి నూటికి నూరు శాతం అరికట్టాలని ఆదేశించారు. ఎస్పీ కె. నర్సింహ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు పెద్దఎత్తున గాంజా నిల్వ ఉంచటం, రవాణా చేయ టం, అమ్మటం వంటి కేసులు తమ దృష్టికి రాలేదని పేర్కొన్నారు. ఇటీవల రైల్వేస్టేషన్ తదితర చోట్ల చిన్న చిన్న పాకెట్లలో గాంజా వంటివి అమ్ముతు న్నట్లు తమ దృష్టికి రాగానే సంబంధిత వ్యక్తులను గుర్తించి పట్టుకొని కౌన్సెలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. గాంజా ఇతర మత్తు పదార్థాల నివారణకు సంబంధిత శాఖల సమన్వయంతో కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. గాంజా ఏ రూపంలో ఉన్నా ఉక్కు పాదంతో అణచివేయాలని ఆయన ఆదేశించారు. ఏఎస్పీ రాములు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సైదులు, డీఎఫ్వో సత్యనారా యణ, డీఎస్పీ మహేష్, ఆర్టీసీ ఆర్ఎం శ్రీదేవి సమావేశంలో పాల్గొన్నారు.

# యుగకర్తగా డా॥ కత్తి పద్మారావు

**నేడు ఆయన జన్మదినం సందర్భంగా..**

మహాకవి, దార్శనికుడు, ఉద్యమకారుడు డా॥ కత్తి పద్మారావుగారికి ఇప్పుడు 70 ఏళు ్లు. ఆ సందర్భంగా ఈ వ్యాసం. చరిత్ర, కవిత్వం, తత్వశాస్త్రం, సాహిత్య విమర్శ, సామాజిక విశ్లేషణతో ఉ(గ్రూతలూగించే కత్తి పద్మారావు సమకాలీన సమాజానికి మార్గదర్శి. చార్వాక బౌద్ధ దర్శనాల నుండి హేతువాదం మీదుగా అంబేడ్కర్ మార్గంలో ముందుకు సాగుతున్న సామాజిక వైతాళికుడు, యుగకర్త డా॥ కత్తి పద్మారావు.

ఉద్యమకారుడిగా అతడు గొప్ప స్ఫూర్తి ప్రదాత. యువకుడిగా వున్నప్పటి నుండే 1970–85 దశకాల్లో రాష్ట్ర వ్యాప్తంగా హేతువాదిగా ఉర్రూతలూగిస్తూ మహామహా వక్తలను అధిగమించి ఆహ్వానించబడి, ఆరాధించబడిన ప్రసంగశైలి ఉపన్యాసాలకు ఒరవడి పెట్టిన మహావక్త. మూడు దశాబ్దాలు దాటినా విన్నవారి హృదయాల్లో ఆనాటి ప్రసంగాలు ఇంకా ఉద్రేకంగా హృదయ ఘంటికలు మోగిస్తూనే వున్నాయి. కారంచేడుతో దళితవాదంలోకి విస్తరించి సామాజిక ఉద్యమ కారుడిగా, సమగ్ర సామాజిక వికాసం కోసం గొంతెత్తి కోట్లాది ప్రజల పక్షాన మాట్లాడి సామాజిక పరిణామాలకు తనదైన చేర్పునందించిన గొప్ప నేత.

తాత్విక రంగంలో చార్వాక దర్శనంతో పాటు హేతువాద, ప్రజాస్వామ్య, బౌద్ధ, అంబేడ్కర్, మార్క్స్, ఫూలే దర్శనాల సమన్వయాన్ని, సంశ్లేషణని సాధిస్తూ ఆధునిక సమాజాన్ని ముందుకు సాగించడంలో భావధార ప్రాధాన్యతను గుర్తించి వేల పేజీల గ్రంథాలు వెలువరించిన మార్గదర్శకుడు. ఆయన మార్గం అనితర సాధ్యం. ఆయన ప్రసంగం జలపాత సదృశ్యం. ఆయన వ్యాసం విశ్లేషణాత్మక సమాచారం. ఆయన కావ్యం తాత్విక భావజాల సమ్మేళనం మాత్రమే కాదు. ఆలోచన, స్పందన, ప్రశ్న, జవాబు, సంశ్లేషణ, ఆర్ద్రత, వివేచన ఏకకాలంలో కలిగించే సృజనాత్మక కవితారీతి ఆయన విశిష్టత. ప్రత్యేకత.

డా॥ కత్తి పద్మారావు కవిత్వంలో విశేష కృషి చేశారు. అనేక సంపుటాలను వెలువరించారు. సమాజంలో జరుగుతున్న పలు సంఘటనలను తాత్వీకరించి, విశ్లేషించి కవిత్వీకరించారు. డా॥ కత్తి పద్మారావులో ఒక ఆధునిక వేమన వున్నాడు. ప్రతిదీ తర్కించి మూడు ముక్కల్లో తాత్వీకరించి సామాన్య జనానికి అందించే నైపుణ్యం వారి సొత్తు. ఆయనలో ఒక పోతులూరి వీరబ్రహ్మం వున్నాడు. ఆధునిక కాలజ్ఞానాన్ని, భవిష్యత్ స్వరూపాన్ని నిర్దిష్టం చేస్తూ సృజనాత్మకం చేసే తత్వవేత్త, కాలజ్ఞాని. ఆయనలో ఒక చార్వాకుడు, బుద్ధుడు, అశ్వఘోషుడు, అంబేడ్కర్, జాషువా,



కుసుమ ధర్మన్న, బోయి భీమన్న అంతర్లీనంగా కొనసాగుతున్నారు. అన్నీ కలిసిన ఒక చిక్కని సారాంశం అతని రచన, పలుకు, ప్రసంగం. అతని సంభాషణే ఒక తాత్విక శిక్షణా తరగతులను మించినది. అతడు మనిషిలోని మహోన్నత తత్వాన్ని వెలికి తీసి ముందుకు నడిపిస్తారు. ఓటమిలోను లక్ష్యం కోసం గమ్యంలో, గమనంలో ముందుకు సాగిన ఆత్మ విశ్వాసంతో సాగే విజయ దరహాసాన్ని కవిత్వీకరిస్తారు. అతడు అడవిని జయించాడు. అతడు భూమిని, ఆకాశాన్ని, శబ్దాన్ని, నీటిని, నిప్పును, వాయువును అన్నిటినీ ఆక్రమిస్తూ విస్తరించిన మహోన్నత మానవుల సామాజిక చరిత్ర పరిణామాలకు ఒక ప్రతినిధిగా ముందుకు సాగుతున్న మహాకవి. పంచ ప్రకృతులను జయించడంతో పాటు సహజీవనం చేసే సహనశీలతను పర్యావరణ దృక్పథాన్ని ముందుకు తెచ్చే దార్శనిక కవి.

డా॥ కత్తి పద్మారావు స్వభావరీత్యా, వృత్తి రీత్యా అధ్యాపకుడు. ఆయన రచనల్లో అధ్యయనం, సాధికారికతతో పాటు సందేశం, సంశ్లేషణ వుండడానికి ఆయన అధ్యాపకత్వం కూడా ఒక కారణమే. సామాజిక ఉద్యమాల నేతగా ఎన్నో సంఘాలతో, సంస్థలతో కలిసి పనిచేసిన అనుభవం అందరినీ కలుపుపోయే అవసరాన్ని సృష్టించింది. దళిత సాహిత్య యుగ కర్తృత్వంలో ఆ చేతన, సృజనలతో పాటు ఎందరో కలిసి నడిస్తే ఒక్క కత్తి పద్మారావు అయ్యారు. ఎందరో సహచరులు, యువతరాలు ఆయన రక్తమాంసాల్లో, వ్యక్తిత్వంలో బ్లెండ్ అయి ఎదిగించిన మహాశక్తికి ప్రతీకే డా॥ కత్తి పద్మారావు.

డా॥ కత్తి పద్మారావు హేతువాద ఉద్యమంతో ప్రారంభించి, రాష్ట్ర వ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించారు. ఆయన ప్రసంగాలు ఉత్తేజ పూరితాలు. వందల, వేల సీడీలు, ప్రసంగాల క్యాసెట్లు అమ్ముడు పోయాయంటే దానికదే ఒక గొప్ప రికార్డు. హేతువాదం నుంచి మలుపుతిరిగిన డా॥ కత్తి పద్మారావు కారంచేడు ఉద్యమంతో పాటు ఎదుగుతూ విస్తరించిన మహాకవి. ఆ క్రమంలో సామాజిక ఉద్యమ నేతగా, మహావక్తగా, దళిత సాహిత్య యుగకర్తగా ఎదిగిన మహోన్నత మూర్తిమత్వం. దళిత సాహిత్య యుగకర్తగా, మార్గదర్శకుడిగా ఎంత ఎదిగినప్పటికీ సహచరులు, సమకాలీకులు అందరినీ గౌరవిస్తూ వారి వెంట నడుస్తూనే ముందుకు నడవడం ఎంతో సహనం, సహృదయత, వినయం వుంటే తప్ప సాధ్యం కాదు. తన సహచరులను, యువతరాన్ని తనకు ముందు మాటలు రాయాలని కోరి గౌరవించడం చిన్న విషయమేమీ కాదు.

కత్తి పద్మారావు 45 ఏళ్ళ సామాజిక, సాహిత్య ఉద్యమ జీవితంలో విజయాలతో పాటు వాటి వెనుక గుణపాఠాలు నేర్పిన ఎన్నో వైఫల్యాలు, గమనాలు ఉన్నాయి. 45 ఏళ్ళ ఉద్యమాల్లో మిత్రులుగా వుంటూనే వెనక్కి తోసే శక్తులు ఎన్నో... వాటన్నిటినీ ఎదుర్కోక తప్పదు. శత్రువు ప్రత్యక్షంగా వుంటాడు. ఎదుర్కోవడం సులభం. ఓటమి, గెలుపు రెండూ సులభమే. మిత్రులుగా వెంట నడుస్తూ వెనక్కి నెట్టే వారిని వదులుకోకుండా వారిని నడిపిస్తూ ముందుకు సాగడం కంటిలోని నలుసును తీయడమంత సున్నితమైన వ్యవహారం. హేతువాద ఉద్యమంలో, కారంచేడు, చుండూరు ఉద్యమాల్లోనే కాదు దళిత సాహిత్య యుగకర్తగా ఎదిగే క్రమంలో ఎదుర్కొన్న ఆటుపోట్లు, వెన్నుపోట్లు, ముందుపోట్లు చిన్నవేమీ కాదు. ఆయనను ఒక శక్తిగా ఆరాధించిన వారే వ్యక్తిగా నిందించినప్పుడు పడిన ఏకాంత నిరాశామయకాలంలోను అధ్యయనమే తోడుగా సాగి తిరిగి తనను తాను నిలబెట్టుకున్న మహాశక్తిశాలి డా॥ కత్తి పద్మారావు. ఆయనను అణగదొక్కాలని చూసినప్పుడల్లా ఎన్నో రక్షణ కవచాలను సృష్టించారు. బ్రాహ్మణవాదమే కాకుండా మొత్తం పాలకవర్గాల పార్టీలు, భావజాలాలు ఆయనని ఒంటరిని చేసినప్పుడల్లా హెర్క్యులస్లా, ఒడోమస్లా భూమి మీద పడ్డ ప్రతిసారి మరింత శక్తితో పైకి ఎదిగిన దీర్ఘకాలిక గమ్యం, గమనం డా॥ కత్తి పద్మారావుగారిది. ఈనాడు కారంచేడు కేవలం ఒక వూరు కాదు. ఒక సంఘటన కాదు. కారంచేడు, చుండూరు, ఇంద్రవెల్లి, నక్సల్బరీ, శ్రీకాకుళం, భోజపురి, దండకారణ్యం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, కొమరం భీం, బిర్సాముండా, మహాత్మా ఫూలే, అల్లూరి సీతారామరాజు, ప్యారిస్క మ్యూన్, రష్యా, చైనా విప్లవాలు కేవలం కొన్ని ప్రదేశాలకు, సంఘటనలకు, చరిత్రలకు మాత్రమే ప్రతీకలు కావు.

మహా ప్రవాహంగా జాతీయ రాజకీయాలను, వారి, వారి స్వభావాలను, వ్యక్తిత్వాలను, ఆవిష్కరించి తెరలు, పొరలు తొలగించి సత్యావిష్కరణ చేసిన తీరు, అద్వితీయం, అపూర్వం. మహా వక్తగా, మహా కవిగా, మహామహోపాధ్యాయుడుగా, దార్శనికుడుగా, విశిష్ట విశ్లేషకుడుగా, సంశ్లేషకుడుగా మీ విశ్వరూపం కత్తి పద్మారావు రచనల్లో సాక్షాత్కరిస్తుంది. అసిధారా, ఆసుపోసే దారంవలె ఎక్కడా తెగిపోకుండా నిండు ప్రవాహంవలె పరిణతతో కూడిన వ్యాఖ్యానం గత రచనలకు భిన్నంగా, శిఖరాయమానంగా సాగింది.

గతంలో వ్యక్తీకరణలో ప్రతిపక్షం శైలి, సౌందర్యంతో ప్రశ్నించే చైతన్యం అందిస్తే, ఈ రచన గురు పీఠం స్థానంలో స్థిర గంభీర, గాఢత, సరళతతో బుద్ధుడి బోధనలవలె సాగుతుంది. డా॥ కత్తి పద్మారావు మహోన్నత చరిత్ర పరిశోధకుడు. భావితరాలకు చరిత్రను ఎలా అధ్యయనం చేయాలో మార్గ దర్శనం చేసిన చరిత్రశాస్త్రవేత్త. వీరి కృషి తరతరాలకు వెలుగు దీపం, కాంతి కిరణం, క్రాంత దర్శనం. సామాజిక తత్వవేత్త మహాకవి, యుగకర్త డాక్టర్ కత్తి పద్మారావు గారి జీవితం సాహిత్యం, ఉద్యమాలు, బహు ముఖీనమైనవి. బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాటలో ముందుకు సాగిన యుగకర్త డా॥ కత్తి పద్మారావుగారు.

మహాత్మా జ్యోతిరావు పూలే, పెరియార్ రామస్వామి నాయకర్, నారాయణ గురు, చార్వాకుడు, బుద్ధుడు మొదలుకొని ఆధునిక తాత్వికులను, చరిత్రకారులను, ప్రాచీన, ఆధునిక ప్రాచ్య పాశ్చాత్య భావజాలకర్తలను, ఉద్యమ నాయకులను, రాజకీయ నేతలను ఒదరినో సమగ్రంగా అధ్యయనం చేసిన గొప్ప పరిశోధకుడు. అంతటితో ఆగకుండా వారి రచనలను, వ్యక్తిత్వ పరిణామాలను, సంశ్లేషించి అమూల్యమైన గ్రంథాలను మనకందించారు. భారతీయ చరిత్రను, దళిత చరిత్రను, భారతీయ తత్వ శాస్త్రాలలోని పితృస్వామిక, మనుధర్మ, బ్రాహ్మణీయ భావజాలాన్ని చాతుర్వర్ణ వ్యవస్థకు మూలాలైన సిద్ధాంభూమికలను అందులోని అమానవీయతను ఖండించారు. నూతన మానవుని ఆవిర్భావానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిర్మించిన భారత రాజ్యాంగాన్ని, అంబేద్కర్ దార్శనికతను అనేక నూతన కోణాల్లో విశ్లేషించి అందించారు. దళిత ఉద్యమాలకు పెద్ద దిక్కయి, దిక్సూచి అయి, ప్రతీక అయి నిలిచిన యుగకర్త కత్తి పద్మారావుగారు.



– బి ఎస్ రాములు
సామాజిక తత్వవేత్త
బీసీ కమిషన్ తొలి చైర్మన్
8331966987

# ఉస్మాన్ సాగర్ గేట్లు ఓపెన్

ప్రజాపాలన ప్రతినిధి:



ఉస్మాన్ సాగర్ ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు గండిపేట్ రిజర్వాయర్ కి భారీగా వరద నీరు వచ్చే అవకాశం ఉంది. ఈనేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా రిజర్వాయర్ రెండు గేట్లను జలమండలి అధికారులు ఓపెన్చేశారు. రెండు గేట్లను ఒక ఫీటు మేర ఎత్తి 208 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఇప్పటికే హిమాయత్ నగర్ నుంచి మూసీలోకి 2,750 క్యూసెక్కులు విడుదల చేశారు. జలాశయం గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేసినందున ఎండీ దానకిశోర్ సంబంధిత జలమండలి అధికారులను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హుస్సేన్ సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 513.41 మీటర్లు కాగా.. ప్రస్తుతం 513.46 మీటర్లుగా ఉంది. ఉస్మాన్ సాగర్ గేట్లు ఎత్తివేతతో మూసీలోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది.

## ఆందోల్ లో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా



హైదరాబాద్ 26 జులై ప్రజాపాలన: సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ ఆద్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను నిర్వహించారు. ఆందోల్ నియోజకవర్గం వట్ పల్లి గ్రామానికి చెందిన 45 మంది యువకులు లెర్నింగ్ డ్రైవింగ్ లైసెన్స్ లు పొందారు. సంగారెడ్డి కంది ఆర్టీఏ కార్యాలయంలో బుధవారం నాడు డ్రైవింగ్ లైసెన్స్ మేళా లో బాగంగా లెర్నింగ్ లైసెన్స్ లను అర్హులైన యువతీ యువకులకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ సురేఖ బుద్ధిరెడ్డి, మాజీ ఎంపీటీసీ మరియు మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శివాజీ రావు, ఉప సర్పంచ్ సాయిలు, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రకాష్, వార్డు మెంబర్ మహేందర్ గౌడ్, నాయకులు పండరి, లబ్ధి పొందిన యువకులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌కు ఇంకెన్నాళ్లు ఈ తిప్పలు



మేడిపల్లి, జూలై 26 (ప్రజాపాలన ప్రతినిధి): హైదరాబాద్ మహా నగరం అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకున్న మహానగరంగా అందరికీ తెలిసిన విషయమే. హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చి దిద్దాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేసన్తూ అభివృద్ధిని చేపట్టింది. కానీ ఉప్పల్ రింగ్ రోడ్ నుండి వరంగల్ జాతీయ రహదారిపై నిత్యం లక్షలాది వాహనాలు రాకపోకలు సాగేస్తున్న నేపథ్యంలో ఉప్పల్ రింగ్ రోడ్డు నుండి మేడిపల్లి వరకు వెళ్లాలంటే వాహనదారులు జంకుతున్నారు. మామూలు సమయాల్లోనే ఈ రహదారిలో వెళ్తూ రోడ్డు గుంతలో పడి ప్రమాదాలు జరిగిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రోడ్ల పై వర్షపు నీరు ప్రవహించడంతో ఎక్కడ ఏ గుంటలు ఉన్నాయో తెలియక వాహనదారులు త్రీవ ఇబ్బందులు ఎదుర్కొంటూ, నత్తల వాహనాలను నడపడంతో ఈ రహదారిలో గంటల తరబడి వాహనాలు నిలిచిపోయే పరిస్థితి నెలకొంది. ఐదు సంవత్సరాల క్రితం ఉప్పల్ నుండి నారపల్లి వరకు ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేయగా ఆ పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయిన పరిస్థితి నెలకొంది. స్థానిక ప్రజా ప్రతినిధులు నిత్యం లక్షలాది వాహనాలు వెళ్లే రోడ్డును పట్టించుకోకుండా ఒకరిపై ఒకరు బురద చల్లుకొనే పరిస్థితి ఏర్పడిందని ప్రజలు వాపోతున్నారు. ప్రజలు కట్టే పనులతో ఈ రోడ్డు సమస్యను తీర్చకపోగా పోటాపోటీన వివిధ రాజకీయ పార్టీలు ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ మందమర్రి ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివాస్

**విజయ్ మోడలిస్ట్ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం**




మందమర్రి, జులై 26 , ప్రజాపాలన : కార్గిల్ విజయ్ దివాస్, పాక్ పై భారత్ సాధించిన విజయానికి సంకేతం దేశ రక్షణలో అమరులైన వీరులందరికీ లయన్స్ క్లబ్ ఆఫ్ మందమరి ఆధ్వర్యంలో జోహార్లు తెలియజేశారు. బుధవారం మందమరిలో విజయ్ మోడలిస్ట్ అవార్డు గ్రహీత రాజేష్ ఫిహ్వాల్ కు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మందమర్రి లైన్స్ క్లబ్ అధ్యక్షుడు ఆగుల్ల తిరుమలేష్ మాట్లాడుతూ రిటైర్డ్ ఆర్మీ జవాన్ రాజేష్ ఫిహ్వాల్ 1985లో ఆర్మీలో చేరి ట్రైనింగ్ అనంతరం చైనా సరిహద్దుల్లో మొట్టమొదటిసారిగా డ్యూటీ చేశాడు తర్వాత 1999లో కార్గిల్ యుద్ధ సమయంలో పఠాన్ కోట్ నుండి కార్గిల్ వరకు బుల్లెట్లు బాంబులు అందించడంలో కీలకపాత్ర పోషించారని యుద్ధం విజయం సాధించినందుకు గాను ఆపరేషన్ విజయ్ అని అప్పటి కేంద్ర ప్రభుత్వం నామకరణం చేసిందని తెలిపారు. 2005లో ఆర్మీ పదవి విరమణ అనంతరం గన్ను వదిలి పెన్ను పట్టి ఐదు పుస్తకాలు దేశభక్తి పైన రాయడం జరిగిందని అప్పటి గవర్నర్ రమేష్ ఠాకూర్ అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు తను రాసిన పుస్తకాలు అందజేయగా ప్రత్యేకంగా అభినందించారను అన్నారు. దేశానికి సేవ చేసిన ఆర్మీ జవాన్ ని మేము సన్మానించుకోవడం ఆనందంగా ఉందని అతడు దేశానికి చేసిన సేవలను అభినందిస్తూనామని తెలిపారు ఈ కార్యక్రమంలో మందమరి లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొక్కుల మధు. కోశాధికారి తవటం శ్రీనివాస్. కౌట్ల అనిత. నాకోటి వెంకటేశ్వర్లు లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి

## ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ యూసఫ్

## సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె పోరాటం ఆగదు



బోనకల్ జూలై 26 ప్రజాపాలన ప్రతినిధి: జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్కువ జీతంతో రోజంతా పనిచేయించుకునే పెట్టి చాకిరి నుండి విముక్తి కలిగించేంతవరకు పోరాటం చేయవలసిందేనని పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో 21వ రోజు సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. అనంతరం బోనకల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 21 రోజు నుండి సమ్మె చేస్తున్న ఏ మాత్రం స్పందించకపోవడం అన్యాయమన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు అడుగుతున్న హక్కులు గొంతెమ్మ కోర్కెలు న్యాయమైన డిమాండ్ లేనన్నారు. గత ఆరు నెలలుగా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై స్పందించాలని కోరుతూ ఎంపీఓ దగ్గర నుండి కమిషనర్ వరకు అన్ని స్థాయిలోని అధికారులకు వినతి పత్రాలు అందించిన తర్వాత ఆరు నెలలు గడిచిన ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన లేని సమ్మెకు దిగవలసి వచ్చిందని ఆయన తెలియజేశారు. 11 వ పిఆర్సి లో గ్రామపంచాయతీ కార్మికులను కూడా చేర్చి వారికి 11వ పిఆర్సి ప్రకారం బిల్ కలెక్టర్లకు కారోబార్లకు 19500, పారిశుద్ధ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం 15,600 చెల్లించాలన్నారు. గతంలో ఇచ్చిన హామీల ప్రకారం ఈఎస్ఐ,పిఎఫ్ చట్టాలను అనువర్తింప జేయాలన్నారు.

గతంలో ప్రకటించిన విధంగా యాస్క్ డే ఇన్సూరెన్స్ స్కిం ను 10 లక్షల కు పెంచి అమలు చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. చట్ట ప్రకారం ఇవ్వవలసిన వారంతపు,పండగ, జాతీయ,ఆర్జిత మంజూరు చేయాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వమే కార్మికులందరికీ రాష్ట్ర ప్రభుత్వం పేరుతో గుర్తింపు కార్డులను మంజూరు ఆయన విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ విరమణ పొందిన కార్మికునికి చట్ట ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలి లేనిపక్షంలో ఐదు లక్షల రూపాయల ఏక మొత్తంలో చెల్లించాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులందరికీ ఉద్యోగ భద్రతతో పాటు పనిచేస్తున్న పంచాయతీలోనే డబల్ బెడ్ రూమ్ ఇల్లను మంజూరు చేయాలన్నారు. చట్టబద్ధంగా చేస్తున్న సమ్మెను విచ్ఛిన్నం చేయటానికి చేస్తున్న ప్రయత్నాలను ప్రభుత్వం వెంటనే మానుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఏఐటీయూసీ నాయకులు,జేఏసీ రాష్ట్ర కన్వీనర్ బి వెంకటరాజం, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, సీఐటీయూ మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు, జేఏసీ జిల్లా కన్వీనర్ పిట్టల మల్లయ్య, సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు,ఏఐటీయూసీ జిల్లా నాయకులు అనుముల నరేందర్ రెడ్డి, సిపిఐ మండల నాయకులు అకేనా పవన్, మండల జేఏసీ నాయకులు మరిదు పుల్లయ్య, ఆంతోటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ హింసకాండపై అశ్వారావుపేట మండల సేవకులు సంఘాల శాంతి ర్యాలీ




అశ్వారావుపేట ప్రజా పాలన ప్రతినిధి: అశ్వారావుపేట మండలంలో ని అశ్వారావుపేట మండల పాస్టర్స్ ఫెలోషిప్ మరియు సంఘాల ఆధ్వర్యంలో భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొందరు పాస్టర్స్ మండల నాయకులు మాట్లాడుతూ మణిపూర్ లోని క్రైస్తవులపై దాడిని ఖండించారు .ప్రధానమంత్రి వెంటనే చొరవ తీసుకొని హింసను ఆపాలని అన్నారు. అలాగే జాతీయ జెండాలోని మూడు రంగులు కలిసి ఎలా ఉన్నాయో హిందూ, క్రైస్తవ ముస్లింలు మూడు మతాలు కూడా అలాగే కలిసి ఉండాలని, ఒకరిపై ఒకరు దాడులు చేసుకోకుండా అన్ని మతాల వారు కలిసి ఉండాలని వారు అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో అశ్వారావుపేట మండలంలోని అన్ని గ్రామాల నుండి క్రైస్తవ సంఘాల క్రైస్తవులు మరియు పాస్టర్లు అధిక సంఖ్యలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా జంగారెడ్డిగూడెం రూట్లో బైబిలు మిషన్ నుండి భారీగా ర్యాలీ చేస్తూ సత్తుపల్లి రూట్ లోని పేరాయిగూడెం వరకు అలాగే పోలీస్ స్టేషన్ మీదుగా భద్రాచలం రూట్లోని వెంకట దుర్గా థియేటర్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు.

## 21వ రోజుకు చేరిన గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె..



ఇబ్రహింపట్నం జూలై తేది 26ప్రజాపాలన ప్రతినిధి: తమ సమస్యలు పరిష్కరించే వరకు వానొచ్చినా ఎండవచ్చినా సమ్మెను ఆపేదిలేదని సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా మంచాల మండలం లో 21 వ రోజు సమ్మె కొనసాగింది. వర్షం కురిసినా శిబిరంలో నిలబడి సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు అధికారులు ప్రజాప్రతినిధుల బెరింపులు, బారి వర్షాలను లెక్కచేయకుండా కార్మికులు సమ్మెకు కొనసాగిస్తున్నారని చెప్పారు. తమ ఆరోగ్యాలను కూడా లెక్కచేయకుండా గ్రామాలను శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడినవారికి ఈ వర్షం ఓ లెక్కా అని అన్నారు. తాము కోరుతున్న న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మెను ఆపకుండా మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమ్మెలో భాగంగా రేపు చలో కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం ఉంటుందని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో జీ పి ఉద్యోగ కార్మిక యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఖాజా పాషా, భాస్కర్ నాయకులు మాధవి ,శంకరయ్య, దాసు, గడ్డం రవి, సురేష్, సుజాత, నరసింహ, రోషమ్మా, నరేష్, మల్లేష్, జంగయ్య, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా ఉండాలి

**పేరెంట్స్ కమిటీ బేగరి రాజు ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు**

**ఆరోగ్యం బాగుంటే ఏదైనా ఏదైనా సాధించగలరు..**

**గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ**




చేవెళ్ల జులై 26,( ప్రజా పాలన ):రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం లోని మొయినాబాద్ మండల పరిధిలోని చిలుకూరు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ,కళాశాలలో చిలుకూరు పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు బేగరి రాజు ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటుచేసారు ఈ సందర్భంగా చిలుకూరు పాఠశాల ,కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ మాట్లాడుతూ ఆరోగ్యం బాగుంటేనే దేనినైనా సాధించగలమని మొదట శుభ్రంగా ఉండడం ద్వారా సిజనల్ టైం వర్షాకాలం సందర్భంగా అంటువ్యాధులు వ్యాపించకుండా ముందస్తు జాగ్రత్త మెడికల్ క్యాంపు పెట్టడం వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని ఆయన సూచించారు. చదువు కంటే ముందు ఆరోగ్యం కి ప్రాధాన్యత ఇవ్వాలని తద్వారా చదువుల పైన శ్రద్ధ పెట్టాలని ఆయన కోరారు. ఇలాంటి కార్యక్రమం సంవత్సరంలో ఒక మూడుసార్లు ఉంటుందని ఆయన గుర్తు తెలిపారు... ఈ కార్యక్రమంలో డాక్టర్ జి వాణి, డాక్టర్ మోసిన్, ప్రియాంక ఫార్మాసిటీ, మాణిక్యం, ఉపాధ్యాయులు జి నరేష్, సత్యం లక్ష్మణ్ రావు, సర్పరాజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## కేసీఆర్ కు పాలాభిషేకం చేసి అదనపు బాధ్యతలు స్వీకరించిన జూనియర్ అసిస్టెంట్

ఇబ్రహింపట్నం జూలై తేది 26 ప్రజాపాలన ప్రతినిధి: వి ఆర్ ఎ ల ను జూనియర్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్స్ , అఫీస్ అసిస్టెంట్స్ గా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాల బిషేకం చేసి ధన్యవాదాలు తెలియజేసిన ఇబ్రహీంపట్నం మండలం 49 మంది వి ఆర్ ఎ లు 61 ఏళ్లు పై బడిన వి ఆర్ ఎ ల వారసులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించనుంది అని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు పాల్గొని కృతజ్ఞతలు తెలిపారు.

## హరితహారంతో తెలంగాణలో పచ్చని మొక్కలు ఇంటింటికి పంపిణి చేసిన ఎమ్మెల్యే




ఇబ్రహింపట్నం జూలై తేది 26 ప్రజాపాలన ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంతెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 9వ విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మొక్కలు నాటి, ఇంటింటికి 6 పండ్లా పూల మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన హరితహారం కార్యక్రమంతో తెలంగాణ తల్లి ఆకుపచ్చ చీర కట్టుకున్నట్టు.. భూమి తల్లికి పచ్చని రంగేసినట్టు కనిపిస్తుందని, దీనితో వనాలు పెరుగుతున్నాయని వనాలు వల్ల వర్షాలు కురుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి, వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, కౌన్సిలర్లు బానుగౌడ్ , భర్త కి జగన్ , మమత , సుజాత బిఆర్ ఎస్ మల్లేష్ యాదవ్, రవీందర్, ముత్యాల చిన్న చెన్నయ్య గౌడ్ , శేఖర్ అరవింద్, తదితరులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

గురువారం 27, జులై 2023

# ఏకరూప పౌర స్మృతి ఒక వితండ వాదం

భారతీయులు ఒక జాతిగా మనుగడ సాగించటానికి ప్రధానమైన ఆధారం భిన్నత్వంలో ఏకత్వం అనే సిద్ధాంతం. దీనికి బద్ధ విరోధులు పరివారీయులు. భిన్నత్వం అసలు వద్దే వద్దు. ఏకత్వం కన్నా ఏకీకరణే ముద్దు. అంటే యూనిటీ కన్నా యూనిఫార్మిటీ ముద్దు. వివిధ వర్గాలవారు ఐకమత్యంగా వుండటం కన్నా ఒకేవిధంగా ఉండటం వీరికి ప్రధానం. అలా అయితేనే దేశం బలంగా ఉంటుందనేది వారి వాదన. ఒకే విధం అంటే మెజారిటీ ప్రజలు ఎలా ఉంటే మిగతా వారు కూడా అలాగే ఉండటం అన్నమాట. ఈ భావజాలంలో భిన్నత్వానికి తావెక్కడిది ? అందరూ ఒకే సైజు చెప్పులు వేసుకుంటే బాగా నడుస్తారనటం లాంటిదే ఇది గూడా ! అందుకే ఇది వితండ వాదం. ఇప్పుడు దేశంలో ఏకరూప పౌర స్మృతి గురించి చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే ఈ చర్చ కొన్ని వర్గాలకే పరిమితమైంది గాని సామాన్య ప్రజలు దీన్ని గురించి పెద్దగా పట్టించుకోవటం లేదు. వాస్తవానికి సామాన్య ప్రజలకు ఇది ఒక పెద్ద విషయమే కాదు. కొంతమంది ఎంతో ఆసక్తిగా చర్చించుకుంటున్న విషయం సామాన్య ప్రజానీకానికి పెద్ద విషమేమీ కాకపోవటానికి కారణం ప్రజల అవసరాలకు, పాలకుల అభిరుచులకు మధ్య వున్న వ్యత్యాసమే. ఏమిటీ ఆ వ్యత్యాసం? ప్రజలు కోరుకుంటున్నది రోటీ, కపడా, మకాన్. అంటే కడుపు నిండా తిండి, వంటి నిండా బట్ట, తల దాచుకోటానికి నీడ. కానీ ప్రభుత్వం ఇవ్వాలనుకుంటున్నది అయోధ్యలో రామ మందిరం, ఆర్టికల్ 370 రద్దు, ఏకరూప పౌర స్మృతి. ప్రజలు కోరుకుంటున్నది మెరుగైన ఉపాధి అవకాశాలు, మెరుగైన విద్య, వైద్య సదుపాయం, తాగునీరు, సాగు నీరు, స్థిరమైన విద్యుత్తు, అందుబాటులో వుండే నిత్యావసర వస్తువుల ధరలు. కానీ సంఘ్ పరివార్ ప్రాధాన్యం మాత్రం హిందీ, హిందూ, హిందుత్వ. ఇది ఈనాటిది కాదు. భారతీయులు ఒక జాతిగా మనుగడ సాగించటానికి ప్రధానమైన ఆధారం భిన్నత్వంలో ఏకత్వం అనే సిద్ధాంతం. ఈ సిద్ధాంతానికి బద్ధ విరోధులు పరివారీయులు. భిన్నత్వం అసలు వద్దే వద్దు. ఏకత్వం కన్నా ఏకీకరణే ముద్దు. అంటే యూనిటీ కన్నా యూనిఫార్మిటీ ముద్దు. వివిధ వర్గాలవారు ఐకమత్యంగా వుండటం కన్నా ఒకేవిధంగా ఉండటం వీరికి ప్రధానం. అలా అయితేనే దేశం బలంగా ఉంటుందనేది వారి వాదన. ఒకే విధం అంటే మెజారిటీ ప్రజలు ఎలా ఉంటే మిగతా వారు కూడా అలాగే ఉండటం అన్నమాట. ఈ భావజాలంలో భిన్నత్వానికి తావెక్కడిది? అందరూ ఒకే సైజు చెప్పులు వేసుకుంటే బాగా నడుస్తారనటం లాంటిదే ఇది గూడా! అందుకే ఇది వితండ వాదం. ఈ ఏకీకరణ వాదం ఒక ఉన్మాద భావజాలం లోనుంచి పుట్టింది. వైవిధ్యాలను సహించదు. ఒకే విధానం కావాలి దేశమంతటా అంటుంది. ఒక దేశం ఒక ఎన్నిక, ఒక దేశం ఒక పన్ను, ఒక దేశం ఒక పౌర స్మృతి. తదుపరి ఒక దేశం ఒక భాష అనే నినాదాలు ఈ ఏకీకరణలో భాగమే. ఆ పైన ఒక దేశం ఒక వాతావరణం అన్నా ఆశ్చర్యపోనవసరం లేదు. ప్రస్తుతానికి ఒక దేశం ఒక ఎన్నిక అనేది కుదరలేదు. అది కుదిరేదికాదు మన రాజ్యాంగ వ్యవస్థలో అని చెప్పలేదు కేంద్ర ఎన్నికల సంఘం. పార్లమెంటుకు శాసన సభలకూ ఒకేసారి ఎన్నికలకు మేము సిద్ధమే అని చెప్పింది! కానీ అది రాజ్యాంగపరంగా కుదిరేది కాదని తెలుసుకొని ప్రస్తుతానికి వెనకడుగు వేశారు పాలకులు. అయితే 21వ లా కమిషన్ మాత్రం ఏకరూప పౌర స్మృతి పస్తుత పరిస్థితులలో అవసరం లేదు, అభిలషణీయం కూడా కాదని తేల్చిచెప్పింది 2018లో. అది కూడా ఎంతోమంది అభిప్రాయాలు తీసుకొని, ఎంతోమంది భాగస్వాములతో చర్చలు జరిపిన తరువాత చేసింది ఆ సిఫార్సు. అయితే, అది పాలకులకు రుచించలేదు కనుక బుట్ట దాఖలు చేసి, పార్లమెంటుకు ఎన్నికలు కేవలం సంవత్సరం లోపు ఉండగా మళ్ళీ ఈ అంశాన్ని తెర మీదకు తీసుకువచ్చారు. ఏకరూప పౌరస్మృతి మీద దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న సందర్భంలో పార్లమెంటు ఆలోచించవలసిన అంశం ఒకటి వున్నది. ఇది చాలా చాలా కీలకమైన అంశం. ఈ అంశం ప్రాధాన్యతను మనం పెద్దగా గుర్తించినట్లు అనిపించడంలేదు. అదేంటంటే సామాజిక పరివర్తన చట్టం ద్వారా వస్తుందా అన్న ప్రశ్న.ఏకరూప పౌర స్మృతి గూడా సామాజిక పరివర్తన కోసం ఉద్దేశించబడినదే గదా! మనిషి అంతరంగాన్ని మార్చటం అనేది ఇక్కడ ప్రధానమైన అంశం గదా. సమాజం తీరు తెన్నులు మారడం అంటే మనిషి ఆలోచనా విధానంలో మార్పు రావటమేకదా ? మనిషి వేరు సమాజం వేరు కాదు కదా. మరి ఈ మార్పు కేవలం చట్టం ద్వారానే సాధ్యమవుతుందా? ఈ ప్రశ్నకి అవును అని సమాధానం చెబితే అది అవివేకమూ, అమాయకత్వమూ అవుతుంది. దీన్ని కాస్త లోతుగా పరిశీలిస్తే విషయం అర్థమౌతుంది. ఇప్పటి వరకు ఏ దేశంలోనూ చట్టం ద్వారా సామాజిక మార్పు రాలేదు. మనలాంటి దేశాల్లో అది ఇంకా మరీ కష్టం. సంప్రదాయం అనేది మనిషి అంతరంగంలో తరతరాలుగా జీర్ణించుకొని పోయి వుంటుంది. అటువంటి పరిస్థితిలో హడావుడిగా చట్టం చేసి రేపటి నుంచి మనుషులు ఈ విధంగా ఆలోచించాలి, ఈ విధంగా వ్యవహరించాలి అని ఆదేశించటం సాధ్యమా ? మారుతున్న కాలానికి అనుగుణంగా మనిషిలోనూ సమాజ ధోరణిలోనూ మార్పు రావాలి. అందులో ఎలాంటి సందేహం లేదు. మనిషిని ఒప్పించి తీసుకువచ్చే మార్పు నిలబడుతుంది. మనిషిని నొప్పించి తీసుకువచ్చే మార్పు నిలవదు. ఒక పద్ధతిలో నుంచి మరో పద్ధతిలోకి మారటం అంటే రైలు బండి పట్టాలు మారినంత యాంత్రికంగా జరగదు. మనిషి మార్పు అవసరాన్ని అర్థం చేసుకోవాలి, ఆ మార్పుని అంతర్లీనం చేసుకోవాలి. ఇది చాలా సమయం పట్టే ప్రక్రియ. ఇది జరగటానికి ముందు అనేక సంస్థలు, వ్యవస్థలు, వ్యక్తులు, శక్తులు బహుళ వ్యూహంతో మనిషి ఆలోచన మార్చాలి. మనిషిని ఒప్పించటానికి ఓపికతో వ్యూహాన్ని అమలు చెయ్యాలి. ఈ వ్యూహాన్ని ఎవరు అమలు చెయ్యాలి? మార్పును కోరేవారు అమలు చెయ్యాలి. ఎప్పుడైనా మార్పును కోరేవారు మొదట్లో కొద్దిమందే వుంటారు. ఆ కొద్దీ మంది సమాజాన్ని ప్రభావితం చేసేవారై ఉండాలి. సమాజాన్ని ప్రభావితం చేసే శక్తి కవులకు, కళాకారులకు, మేధావులకు, విద్యావంతులకు, సంఘసంస్కర్తలకు, మీడియాకు ఉంటుంది. వీరందరూ కలసి మనిషి ఆలోచనా విధానాన్ని మార్చే ప్రయత్నం చెయ్యాలి. ఇది ఒక రోజులోనో ఒక సంవత్సరంలోనే అయ్యేది కాదు. మనం కోరుకున్న మార్పు సాకారం అవ్వటానికి సహనం, సంయమనం చాలా అవసరం. ఎప్పుడైతే మార్పు కోరేవారు మార్పుకు అనువైన వాతావరణం సృష్టిస్తారో అప్పుడే మనిషి ఆ మార్పు అవసరాన్ని అంతర్లీనం చేసుకుంటాడు. మార్పును అంగీకరించటానికి సిద్ధమవుతాడు. తన నడవడిని మార్చుకోవటానికి సుముఖంగా ఉంటాడు. అది చట్టం చెయ్యటానికి సరైన సమయం. అంతేగానీ సమాజాన్ని మార్పుకి సిద్ధం చెయ్యకుండా చట్టం చేసి చేతులు దులుపుకుంటే వచ్చేదేమీ ఉండదు. ప్రస్తుత సందర్భంలో కూడా ప్రజలు కోరుకుంటున్నది ఒకటి, పాలకులు ఇవ్వాలనుకుంటున్నది వేరొకటి. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలుగానీ పార్లమెంటుగానీ ప్రజల అభీష్టం మేరకే వ్యవహరించాలిగానీ అందుకు భిన్నంగా వెళ్ళరాదు. ఒకవేళ ప్రభుత్వం ప్రజల అభీష్టానికి విరుద్ధంగా నడుస్తుంటే అది తప్పు అని చెప్పాల్సిన గురుతర బాధ్యత మీడియా మీద వున్నది.


# కుల నిర్మూలన దినోత్సవంగా
# మహాకవి కత్తిపద్మారావు పుట్టినరోజు..

ఆధునిక భారతదేశంలో పూలే అంబేద్కర్‌ల తర్వాత కులనిర్మూలనకోసం నిరంతరంగా పరిశ్రమిస్తు ఉద్యమం చేస్తూ కుటుంబం మొత్తం కులాంతర వివాహాలు చేసుకుని కులనిర్మూలనా దిశగా అడుగు వేస్తున్నా అభినవ అంబేద్కర్ మహాకవి డా॥ కత్తి పద్మారావు గారు. ఈ సంవత్సరం ఆయన జన్మదినోత్సవాన్ని కుల నిర్మూలనా దినోత్సవంగా జరపుకోవడం ఎంతో సంతోషించదగ్గ విషయం. నిజానికి ఆయన పుట్టిన రోజు వేడుకలు ప్రతి సంవత్సరం జూలై 27వ తేదీన కవులతోను, కళాకారులతోను, దళిత ఉద్యమ నాయకులతోను, ఆత్మీయులతోను కలిసి ఆత్మీయ సమ్మేళనంగా జరుపుతారు. ఈ సంవత్సరం కుల నిర్మూలనా దినోత్సవంగా జరపాలని నిర్ణయించడం ప్రత్యామ్నాయ సాంస్కృతి నిర్మాణానికి వేసిన ముందడుగుగా చెప్పుకోవచ్చు. నేడు భారతదేశంలో కుల సమీకరణలు చేస్తూ రాజకీయాలు చేస్తున్నారు. కులం పేరు ఎత్తని రాజకీయ నాయకుడు లేడంటే అతిశయోక్తి కాదు. భారతదేశం మొత్తం ఎన్నికలన్ని కుల సమీకరణాలతోనే జరుగుతాయి. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలైన ప్రపంచం మొత్తం కుల రహిత సమాజం కావాలని పాశ్చాత్య దేశాలలో ఎందరో కోరుకుంటున్నా ఈ తరుణంలో మన దేశంలో మాత్రం ఇంకా కుల రాజకీయాలు నడుస్తున్నాయంటే కులం యొక్క ప్రాధాన్యత ఎంత వుందో అర్థం చేసుకోవాలి. నిజానికి నేటి యువత కుల నిర్మూలనా దిశగా అడుగులు వేస్తుంది. ఎంతోమంది యువతీ యువకులు విదేశాలలో ఉన్నవారు మరియు ఇక్కడ ఉద్యోగాలు చేసుకుంటు స్థిరపడినవారు స్వయం ఉపాధి చేసుకుంటున్న వారు తమకు నచ్చిన వారిని ఇష్టపడి వివాహం చేసుకుంటున్నారు. వారందరు జ్ఞానవంతులు. మనుషులు కులానికి పుట్టరని అర్థం చేసుకున్నవారు. మనుషులు మనుషులకే పుడతారని నమ్మినవారు. పిల్లలు పుట్టడానికి కులంతో పనిలేదని పైగా ఎవరికి వారు అదే కులం వారిని లేదా వారి కుటుంబంలోని వారినే వివాహం చేసుకోవడం వలన సమస్యలు వస్తున్నాయని అర్థం చేసుకున్నారు. అందుకే వారు ఇష్టమైన వారిని వివాహం చేసుకుని మరొక కొత్త తరాన్ని సృజన చేస్తున్నారు. ఇది ఎంతో ఆహ్వానించదగ్గ పరిణామం. దీని వలన దేశంలో మరొక కొత్త రక్తం, కొత్త తరం ఆవిర్భవిస్తుంది. బలమైన తేజోవంతమైన దీర్ఘాయుష్య కలిగిన అధిగ రోగనిరోధక శక్తి కలిగిన తరం ఆవిర్భవిస్తుంది. ఇది దేశానికి శుభ పరిణామం. మరొక ప్రక్క మనువాదులు మతం అడ్డుపెట్టుకొని దేవుడుని అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తున్నారు. ఈనాడు భారతదేశంలో ఎన్నో రాష్ట్రాలలో కులం సంఘర్షణలు జరుగుతున్నాయి. దానికి ఒక వర్గం రెచ్చగొడుతూ ఉంటుంది. అమాయకులైన యువతను కుల తత్వంతోను, మత తత్వంతోను రెచ్చగొడుతూ ప్రశాంతంగా ఉండే సామాన్య జనంలో విద్వేశాలు సృష్టిస్తున్నారు. ఇది దేశానికి దేశ ఐక్యతకు చాలా ప్రమాదకరం. ఇప్పుడిప్పుడే చదువుకొని అభివృద్ధి వైపు ప్రయాణం చేస్తున్న యువతలో ఈ రకమైన ధోరణి వలన దేశ భవిష్యత్తుకు చాలా పెద్ద దెబ్బ తగులుతుంది. ఈనాడు ఐటీ రంగంలో భారతదేశంలోని యువత ప్రపంచంలోనే ముందడుగులో వుంది. అమెరికా భారతీయ విద్యార్థుల కోసం ముఖ్యంగా కంప్యూటర్ రంగంలో నైపుణ్యత కలిగిన వారి కోసం స్వాగత ద్వారాలు తెరిచివుంది. జర్మనీ, జపాన్, స్విడ్జర్‌లాండ్ వంటి యూరప్ దేశాలలో కూడా నేటి యువత విరివిగా ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారు. ఇంకా సౌది అరేబియా, దుబాయ్ లాంటి దేశాలలో ఎంతో మంది కులం గోడలు దాటి పనిచేయటానికి వెళుతున్నారు. వీరందరు అక్కడ కలిసిమెలసి ఉంటారు. కులాలను వదిలివేస్తారు. ఐక్యంగా పనిచేస్తారు. ఆర్థికంగా పరిపుష్టం అవుతారు. కాని ఇంకా భారతదేశంలో మాత్రం కొంతమంది కుల చట్రాలలో బిగుసుకు పోతున్నారు. దానివలన వారు ఎంత నష్టపోతున్నారో వారు గుర్తించలేకపోతున్నారు. ఇప్పుడు కులానికి తోడు మతం కూడా ఆజ్యం పోస్తుంది ఇది మరింత ప్రమాదకరం. మనది సెక్యులర్ భారతదేశం ఇక్కడ మత స్వేచ్ఛ ఉంది. నాస్తికవాదం, హేతువాదం, చార్వాకవాదం, లోకాయత వాదం లాంటి అన్ని వాదాలు ఫరిడవిల్లాయి. ఇక్కడ భావాలు చర్చించబడాలి. అన్ని మతాలను గౌరవించాలి. నీవలే నీ పొరుగువారిని ప్రేమించమన్న క్రైస్తవ మతం, సబ్‌కా మాలిక్ ఏక్ హై అన్న ముస్లిం మతం, 33 కోట్ల దేవతలున్న పరమాత్మ ఒక్కడే అన్న హిందూమతం మానవుడే గొప్పవాడన్న బౌద్ధమతం, జైనమతం, సిక్కుమతం అన్నికూడా మంచినే బోధిస్తాయి. ఇదంతా నాణానికి ఒకవైపు అయితే మరొక వైపు ఫాసిస్టు శక్తులు ప్రజల మనోభావాలను రెచ్చగొడుతూ వైశామ్యాలు సృష్టిస్తూ, అల్లర్లను సృష్టిస్తున్నాయి. మణిపూర్‌లో గత నెలలుగా రెండు తెగల మధ్య జరిగే అల్లర్లలో ఎంతోమంది మరణిస్తున్నారు. కొన్ని వందల మంది గాయాలపాలవుతున్నారు. మరికొందరు వారి స్థానాలను వదిలి పారిపోతున్నారు. ఎన్నో ప్రార్థనా మందిరాలు ధ్వంసం



చేయబడ్డాయి. వారి ఇళ్ళను ఆస్తులను దోచుకుంటున్నారు. అక్కడ ప్రజలకు రక్షణ కల్పించవలసిన ప్రభుత్వాలు పట్టనట్టు ఉంటున్నాయి. ఈ ధోరణి చాలా ప్రమాదకరం గుజరాత్‌లో జరిగిన గోద్ర తరహా సంఘటనలు, కర్ణాటకలో చర్చీలపై దాడులు మణిపూర్‌లో సంఘటనలు ప్రపంచంలో భారతదేశ స్థాయిని దిగజారుస్తాయి. దేశంలో ఇటువంటి పరిస్థితులు ఉంటే వారి ఉద్వేగాలను, అరాచకత్వాన్ని, అమానవీయ సంఘటనలను నిరసిస్తూ మానవుడే మహనీయుడని దేశం రాజ్యాంగ బద్ధంగా నడవాలని అంబేద్కర్ ఆశయాలతో మాత్రమే ఈ దేశం ముందుకు పోతుందనే గట్టి నమ్మకంతో పనిచేస్తూ ఇప్పటికీ అంబేద్కర్ గురించి పరిశోధన చేస్తూ ఎనభై పైగా గ్రంథాలను రచించిన అభినవ అంబేద్కర్ మహాకవి డా॥ కత్తి పద్మారావు గారి డెబ్భైవ పుట్టిన రోజు వేడుకలను కుల నిర్మూలనా దినోత్సవంగా జరపాలని ఆయన అభిమానులు తీసుకున్న నిర్ణయం ఎంతో సంతోషించదగినది. ఇది ప్రత్యామ్నాయ సాంస్కృతి నిర్మాణంలో వేసిన ముందడుగుగా అభివర్ణించవచ్చు. వ్యక్తిగతంగా డా॥కత్తి పద్మారావు గారు హేతువాది నాస్తికుడు, ఆయనకు కులం లేదు, ఆయన కుటుంబం మొత్తం కులాంతర వివాహం చేసుకున్నారు. వారంతా కలిసే జీవిస్తారు. కలిసే ఉంటారు. వారి ఇంట్లో ప్రతి సంవత్సరం జనవరి 1న అందరూ కలుస్తారు. అది ఒక్కటే వారు పండుగగా జరుపుకుంటారు. ఆరోజు ఆయన ఆత్మీయులు కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం జరుపుతారు. మరలా జూలై 27వ తేదీన ఆయన కుటుంబ సభ్యులు ఆత్మీయులతో పాటుగా కవులు, సాహితీ వేత్తలతో పాటుగా ఆయన అనుచరులతో పుట్టిన రోజు వేడుకలు జరుగుతాయి. ఈ రెండు ఒక సామాజిక పండుగగా జరుగుతాయి. ఇది ఒక ప్రత్యామ్నాయ సాంస్కృతి నిర్మాణంగా జరుగుతుంది. అయితే ఈ సంవత్సరం జరిగే పుట్టిన రోజు వేడుకలకు ఒక ప్రత్యేకత ఉంది. అదే ఆయన పుట్టిన రోజును కుల నిర్మూలన రోజుగా జరుపుకోవడం. ఆ మహనీయుని గురించి క్లుప్తంగా తెలుసుకుందాం. దళితోద్యమ నిర్మాత, దళిత మహాసభ వ్యవస్థాపకులు, మహా మహోపాధ్యాయ, అభినవ అంబేద్కర్, మహాకవి డాక్టర్ కత్తి పద్మారావు గారు 70 ఏళ్లు పూర్తి చేసుకుని తన జీవితకాలంలో 50 ఏళ్ల ఉద్యమ, సాహిత్య, కవితా పోరాట వ్యక్తిత్వ నిర్మాణంతో కూడిన జీవితాన్ని అందించారు. ఆయన జీవితమే ఒక ఉద్యమం. పోరాటమే జీవితం. పోరాటమే సారస్యం. పోరాటమే కవిత్వం. వారి జీవితమే ఒక పరిశోధన. వారొక సాహిత్య గని. మహా ధీశాలి. ఆదర్శప్రాయమైన వ్యక్తిత్వ నిధి. జ్ఞాన ప్రపంచాన వెలుగు కిరణం. కులం పునాదులు తవ్వి సమాజం కోసం, ఆత్మ గౌరవం కోసం జీవితాన్ని, దాని సమస్త సంఘర్షణలను, ఆశావహ దృక్పథంతో, అకుంఠిత దీక్షతో, ఆచరణాత్మకంగా నిలిచిన మహోన్నతులు. డాక్టర్ కత్తి పద్మారావు గారు ప్రకృతి ప్రేమికులు. సమాజ ప్రేమికులు. సమూహ చైతన్య కాంక్షితులు. సమానత్వమే మానవ జీవన దర్శనము అని నమ్మి బుద్ధుని మార్గంలో, అంబేద్కర్ యొక్క ఆలోచన విధానంలో నిలువెత్తు పోరాటమై నిలిచినవారు. నిజమైన జీవితంలో సృజన ఉంటుందని మొదట నిన్ను నీవు తెలుసుకోవడమే గొప్ప జ్ఞానమని, ఆత్మవిశ్వాసమే ఈ యుగ సూత్రమని, ఈ దేశం మాది – ఈ యుగం మాది అని నిర్భయంగా ప్రకటిస్తున్న ధిక్కార స్వరం ఆయనది. జీవించటమే అన్నింటికంటే ఘనమైన కార్యమని, మనుషులు అగ్నిజ్వాలలై ఉండాలంటూ సృజనమే జీవన చైతన్యమని, అక్షరమే పునఃసృష్టి ప్రభాతమని, ఈ వాక్యమే సూర్యోదయం అంటూ ప్రేమ ఒక మహోత్సవాల జీవన ప్రవాహంగా తల ఎత్తి బతకటమే ఆత్మగౌరవ నీలి పతాక అని ఆత్మస్థైర్యాన్ని జాతి జనుల గుండెల్లో ప్రోదిచేస్తున్న అక్షర రణం ఆయన. మానవతా తోరణం డాక్టర్ కత్తి పద్మారావు గారు. ఎన్నో విశ్వవిద్యాలయాల్లోనూ, కాలేజీల్లోను, కొన్నివేల గ్రామాల్లోనూ అంబేద్కర్ వాదాన్ని, అంబేద్కర్ కుల నిర్మూలనా వాదాన్ని, బౌద్ధ తాత్విక సిద్ధాంతాలను ప్రచారం చేసిన బోధకులు. కారంచేడు, చుండూరు పోరాటాల్లో జాతీయ అంతర్జాతీయ సాహితీ ఉద్యమానికి, దళిత ఉద్యమానికి ఐకాన్‌గా నిలిచిన లెజెండ్ పర్సనాలిటీ మహాకవి డాక్టర్ కత్తి పద్మారావు గారు. దళిత జాతి యావత్తు ఆయనను ప్రేమగా ''అన్న'' అని పిలుచుకుంటారు. ఆచరణాత్మకంగా కుటుంబంలో కులాంతర వివాహాలను నిర్వహించిన ఉద్యమ శిల్పి. ఆయన జీవిత ఆచరణలో కులం మతం లేదని, మనుషులు మనుషులకే పుడతారు గాని దేవుళ్లకు, కులాలకు, మతాలకు పుట్టరని శాస్త్రీయ దృక్పథంతో జీవిస్తున్న ప్రముఖ హేతువాద ఉద్యమ సిద్ధాంతకర్త వారు. దళితుల వివక్షతను, అంటరానితనాన్ని, అణచివేతల్ని, అవమానాలను ఎదుర్కొనేందుకు భారత ప్రభుత్వంతో పోరాటం చేసి 1989 ఎస్సి ఎస్టి ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీస్ చట్టాన్ని సాధించిన సామాజిక రాజకీయ యోధులు డా॥ కత్తి పద్మారావు గారు. సంస్కృతాంధ్ర భాషల్లో అపారమైన పాండిత్యం సంపాదించి వేదాలు, ఉపనిషత్తులు, అరణ్యకాలు, బ్రాహ్మణాలు, దర్శనాలు, కావ్యాలు, ప్రబంధాలు, నాటకాలు, శతకాలు అన్నీ చదివి హేతువాద దృక్పథంతో వాటిని పరిశీలించి అంబేద్కర్ ఆలోచన క్రమంలో పుస్తక రచనను, పరిశోధిత గ్రంథ రచనను, ఉపన్యాసాలను భారతదేశమంతా ఇచ్చి, ప్రత్యర్థులను నిలువరించిన పండితుడు. ప్రత్యామ్నాయ భావజాలాన్ని బోధించి 50 ఏళ్లుగా విస్తృతంగా ప్రచారం చేసిన కత్తి పద్మారావు గారి సాహిత్య కృషి, పాండిత్య ప్రకర్ష విశేషమైనది. చిలకలూరిపేట మహాసభలో మహాపండిత బిరుదు ప్రధానం చేయడం జరిగింది. మహాకవిగా డాక్టర్ కత్తి పద్మారావు గారు చిన్నతనం నుండి కవితాభ్యాసంతో దళిత జీవన దృక్పథంతో అనేక రచనలను అందించడం జరిగింది. జన గీతం, విముక్తి గీతం, దేశం డైరీ, కులం పునాదులు, జైలు గంటలు, నల్ల కలువ, నీలి కేక, కట్టెలమోపు, భూమి భాష, ఆత్మగౌరవ స్వరం, ఈ యుగం మాది, మనిషే మహాకావ్యం వంటి అనేక దళిత రచనలను, ఉద్యమ కవిత్వాన్ని శిల్పవంతంగా, తాత్వికంగా, మానవతా సామాజిక భావనా చైతన్యంతో అందించారు. ఉద్యమ కవిత్వంగా సమాజంలో నూతన విప్లవానికి దళిత సాహిత్య సృష్టిని చేశారు. ఈ సాహితీ ప్రయాణంలో అనేక అవార్డులు, బిరుదులు ఆయనను వరించాయి. మహాకవి, మహా మహోపాధ్యాయ, మహా పండిత వంటి బిరుదులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఇస్తున్న వైయస్సార్ లైఫ్ టైం అచీవ్‌మెంట్ వంటి అత్యుత్తమ పురస్కారాలను ఎన్నో అందుకున్నారు. మరి ముఖ్యంగా హైద్రాబాద్ రవీంద్ర భారతిలో మహాకవి బిరుదును కవులు, సాహితీవేత్తలు అందరూ కలిసి ప్రదానం చేసి ఈ యుగం ఆయనదిగా ప్రకటించారు. భారతదేశంలో అత్యున్నతమైన మహోపన్యాసకుల్లో డాక్టర్ కత్తి పద్మారావు గారు ప్రథమ శ్రేణి ఉపన్యాసకులు. డాక్టర్ కత్తి పద్మారావు గారి కవిత్వాన్ని గూర్చి బి.ఎస్.రాములు గారు మాట్లాడుతూ దార్శనికుడిగా, యుగవైతాళికుడిగా, మహాకవిగా డాక్టర్ కత్తి పద్మారావు గారు ప్రపంచ సాహిత్యానికి ఒక గొప్ప చేర్పు అన్నారు. తెలుగు సాహిత్యంలో ఐదు శతాబ్దాలుగా ఒక లెజెండ్‌గా నిలిచిన వారు డాక్టర్ కత్తి పద్మారావు గారు. కోట్లాది ప్రజలకు మార్గదర్శకులు. వేలాది కవులకు స్ఫూర్తి. వీరి ప్రభావం పడని దళిత కవులు లేరంటే అది అతిశయోక్తి కాదు. ఒక సూర్యుండు సమస్త జీవులకు తానొక్కడే తోచు విధంబున డాక్టర్ కత్తి పద్మారావు గారు సాహిత్య సామాజిక ఉద్యమాల్లో, సామాజిక పరిణామాల్ని మలుపు తిప్పిన నాయకుడుగా, నూత్న యుగ వైతాళికుడిగా, దార్శనికునిగా దర్శనమిస్తారు. దళిత కవిత్వంలో వస్తు విస్తృతికి వారి కవిత్వం ఒక మార్గం. డాక్టర్ కత్తి పద్మారావు గారు సమాజాన్ని, మానవీయ విలువలను, ప్రకృతిని ప్రేమిస్తారు. ప్రకృతి వర్ణనలో కత్తి పద్మారావు గారు చాలామంది కవులను అధిగమించారు. అధ్యయనం, పరిశీలన, అనుభవాల కారణంగానే నూతన అనుసృజన సాధ్యపడింది. వాల్మీకి, కాళిదాసు మొదలుకొని ఖలీల్ జిబ్రాన్, షెల్లీ, కీట్స్, వార్డ్స్ వర్త్, మిల్టన్ తదితరుల ప్రకృతి వర్ణనలను అధిగమించి ఆధునిక మానవునిలో ప్రకృతి స్పృహను, చైతన్యాన్ని నూతనంగా నింపుతారు. స్వాతంత్ర్య అనంతరం ఆధునిక భారతీయ సామాజిక తత్వవేత్తల్లో ఒకరైన డాక్టర్ కత్తి పద్మారావు గారు నూతన సహస్రాబ్ది కోసం అందించిన "అంబేద్కర్ జీవిత చరిత్ర", "సాంఘిక విప్లవ మూర్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్", "అంబేద్కర్ తత్వశాస్త్రం, డార్విన్–బుద్ధుడు–అంబేద్కర్", "డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్–బెట్రాండ్ రస్సెల్–విలియం వార్డ్స్ వర్త్", ''బ్రాహ్మణవాదంపై అంబేద్కర్ తిరుగుబాటు'', "ఆధునిక భారతం – అంబేద్కర్ చూపు'', "బౌద్ధ దర్శనం", "చార్వాక దర్శనం" వంటి అనేక గ్రంథాలు ప్రత్యామ్నాయ సాంస్కృతిక విప్లవానికి ఊపిరిగా ఉన్నాయి. వీరు నిరంతర అధ్యయనశీలురు. వీరి వ్యక్తిత్వంలో ప్రధానమైనవి అధ్యయనం – అవగాహన – పరిశోధన – విశ్లేషణ – తాత్వికచింతన – మానవ పరిణామ శాస్త్ర పరిశోధన – సామాజిక, ఆర్థిక,రాజకీయ, మానసిక శాస్త్రాల విశ్లేషణలు ముఖ్యమైనవి. ఆయన రచనలతో, సిద్ధాంత గ్రంథాలతో నిరంతరం కృషి సల్పుతుంటారు. వీరు జ్ఞాన సముద్రులు. సాంఖ్య దర్శన అధ్యయనశీలురు. ఆధునిక కణాదులు. వైశేషిక న్యాయ దర్శన పరిశీలకులు. ప్రపంచ జ్ఞాన అన్వేషణ కర్త. తన జ్ఞాన సంపదతో బహుముఖంగా రచనలు నిరంతరం సాగిస్తున్న చరిత్రకారులు. మతోన్మాదంపై తిరుగుబాటు చేసిన హేతువాద దార్శనికులు. పోరాట వీరుడు : ప్రకాశం జిల్లా కారంచేడు, గుంటూరు జిల్లా చుందూరు, పశ్చిమగోదావరి జిల్లా పిప్పర, విశాఖపట్నం జిల్లా కొత్తకోట, శ్రీకాకుళం జిల్లా కొత్తూరు, గుంటూరు జిల్లా నీరుకొండ, చిత్తూరు జిల్లా బండ్లపల్లి, ప్రకాశం జిల్లా తిమ్మసముద్రం, శ్రీకాకుళం జిల్లా లక్ష్మీపేట, గుంటూరు జిల్లా కొల్లిపర, గుంటూరు జిల్లా శివలూరు, కృష్ణాజిల్లా విజయవాడ, కంచికచర్ల, నెల్లూరు జిల్లా, తూర్పుగోదావరి జిల్లా ఇలా అనేక జిల్లాలలో అనేక పోరాటాలు నిర్మించి, ఉద్యమాలు నిర్వహించి అనేక సందర్భాల్లో జైళ్లకు వెళ్లి, ఆ ఉద్యమ రూపాల్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లి ఎక్కడా ఒక్క సెంటు భూమిని కూడా ఆశించకుండా, నీతి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన మహోన్నత నాయకుడు. ఈ పోరాటాల్లో రాజమండ్రి, గుంటూరు, నెల్లూరు, విశాఖపట్నం సెంట్రల్ జైళ్లల్లో ఉండి కుటుంబాన్ని, ఉద్యోగాన్ని కోల్పోయి త్యాగపూరితమైన చరిత్రను లిఖించి ఈనాటి ఉద్యమకారులకు దిక్సూచిగా నిలబడిన సాహస వీరుడు డాక్టర్ కత్తి పద్మారావు గారు.

**ఇటువంటి మహనీయుని ఆశయాలతో నేటి యువత నడవాలని కులనిర్మూలనా దిశగా**



**నడవాలని ఆశిద్దాం.....**

**దళిత శ్రీశ్రీ
గద్దం విజయ రావు
99512 99937**

# ఎడతెరిపి లేనివర్షాలకు పెడన పట్టణ ప్రజల అప్రమత్తంగా ఉండండి

## పెడన మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగకుమారి ప్రసాద్



పెడన జూలై 26: ప్రజాపాలన :గత వారం రోజులుగా పెడన పట్టణ పరిసర ప్రాంతాలలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెడన మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగ కుమారి ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక మునిసిపల్ కౌన్సిలర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్ లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కటకం నాగ కుమారి ప్రసాద్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల మేరకు రానున్న మూడు రోజులు పాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని, పట్టణ శివారులోని కాలనీలలో నివసించే ప్రజలు లోతట్టు ప్రాంతాల నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలి రావాలని సూచించారు. పట్టణ శివారులో ఉన్న వైయస్సార్ కాలనీ, నందం మొగ్గయ్య కాలనీ, మెట్ల జోగానంద రావు కాలనీ, మెట్ల పూర్ణచంద్రరావు కాలనీ, ఎన్టీఆర్ కాలనీలలో నివసించే ప్రజలకు వర్షం నీటి వల్ల ఎటువంటి సమస్య ఏర్పడిన తక్షణం తమకు సంప్రదించాలని కోరారు. ఏపీ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ గారి ఆదేశాల మేరకు పట్టణ శివారులోని కాలనీలలో చేరుతున్న వర్షం నీటిని బయట తరలించేందుకు వాటర్ ఇంజిన్లను ఏర్పాటు చేస్తున్నట్లు చైర్ పర్సన్ తెలిపారు. మట్టి గోడలతో నిర్మించిన ఇళ్ళు వర్షాలకు నాని కూలిపోయె అవకాశాలు ఉంటాయని అలాంటి వారు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని పేర్కొన్నారు. వర్షం నీటి వలన పట్టణ ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన తనతోపాటు స్థానికంగా ఉన్న మునిసిపల్ కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు వాలంటీర్లు, గృహ సారథులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు బాబూలాల్, కోమట్ల అనిల్, వైసీపీ పట్టణ అధ్యక్షులు బండారు మల్లికార్జున రావు, పెడన పట్టణ సచివాలయాల కన్వీనర్ మతిన్ ఖాన్, వైసిపి నాయకులు రౌతుల ప్రసాద్, వీణమ్ రాము తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం అందిస్తున్న చిట్వేల్ హెల్ప్ లైన్ సొసైటీ



అన్నమయ్య జిల్లా :ఓబుల వారిపల్లి మండలానికి చెందిన విష్ణు అనే యువకుడు సోమవారం విద్యుత్ ఘాతానికి గురై ఏలూరు సీఎంసి ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని తోటి స్వచ్ఛంద సేవకుల ద్వారా సమాచారం తెలిసిన వెంటనే సిహెచ్ఎస్ కార్యదర్శి గాడి ఇంతియాజ్ అహ్మద్ ఓ మెసేజ్ కంపోజ్ చేసి సంస్థ వాట్సాప్ గ్రూప్ లో అలాగే సామాజిక మాధ్యమాల ద్వారా మెసేజ్ ను బాగా వైరల్ చేసి ఓ గంట వ్యవధిలోనే సుమారు 72 వేల రూపాయలు సహాయం అందించడం జరిగింది మెసేజ్ ను షేర్ చేసిన కొద్ది క్షణాల్లోనే మానవత్వంతో స్పందించిన ధర్మదాతలందరికీ చిట్వేల్ హెల్ప్ లైన్ సొసైటీ సంస్థ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు గతంలో కూడా ఇదే విధంగా ఎం.రాచపల్లి , మైలపల్లి హరిజనవాడ తిమ్మయ్య గారిపల్లి ఎస్టీ కాలనీ, పాత అనుంపల్లి, చిట్వేలి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వ్యక్తికి వళ్లంతా ఖాళీ గాయాలైనప్పుడు, ఇలా అనేక సందర్భాలలో ఆసుపత్రులలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ఆపన్న హస్తంలో చిట్వేలి హెల్ప్ లైన్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ సేవలందిస్తోంది చిట్వేలి పరిసర ప్రాంతాల్లోనే కాకుండా వేరే ప్రాంతాల్లో కూడా ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని తెలిసిన వెంటనే సిహెచ్ఎస్ సభ్యులు ఎంతో గొప్ప మనసుతో స్పందించి సహాయ సహకారాలు అందించడం పట్ల జిల్లాలోని ఇతర స్వచ్ఛంద సంస్థలు హర్షం వ్యక్తం చేస్తున్నారు మానవసేవే మాధవసేవ అని ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడమే నిజమైన మానవత్వం అని సిహెచ్ఎస్ సంస్థ వ్యవస్థాపకులు మన్నూరు భాస్కర్ రెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు ప్రతి ఒక్కరు సమాజానికి తమ వంతుగా ఎంతో కొంత సాయం చేయాలనే కోరిక ఉంటుందని అలాంటివారికి సిహెచ్ఎస్ సంస్థ చాలా మంచి ప్లాట్ ఫామ్ అని సమాజ సేవ చేయాలనుకున్న వారు తమ సంస్థలో సభ్యత్వం తీసుకొని సామాజిక సేవా కార్యక్రమాలలో పాలుపంచుకోవడానికి ముందుకు రావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## తిరుపతి, ఆదిపరాశక్తి ఆడిపుర గంజి వార్పు మహోత్సవము



తిరుపతి జిల్లా :మల్లంగుంట చెక్ పోస్టు, 150 అడుగుల బైపాస్ రోడ్డు, తిరుపతి రూరల్, సి.ఆర్.111 ఓంశక్తి దేవాలయములో అతి వైభవముగా ఆడి నెల గంజి అమ్మ వారికి ప్రత్యేకమైన అభిషేకం, అలంకరణ చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఓం శక్తి భక్తులు, 500 మంది గంజి ఎత్తుకొని ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి సమర్పించడం జరిగినది.ఓం శక్తి జిల్లా అధ్యక్షులు శక్తి టి. గంగాధరం ఆధ్వర్యంలో సుమారు 3 లక్షల రూపాయల విలువైన వస్తువులను నిరుపేద అయినటువంటి మహిళలకు ఉచితముగా . కుట్టుమిషన్లు, ఇడ్లీ పాత్రలు, 30 కేజీల అన్నం దబరాలు, వస్త్రదానం, రైతులకు (స్ప్రే మిషన్లు.. మొక్కలు కత్తిరించే యంత్రము మరియు చిన్న పిల్లలకు బుక్కులు, పెన్నులు, బాక్సులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ షెడ్యూలు కులాల యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులైనటువంటి శ్రీ తాళ్ళపాక రాము మరియు మల్లంగుంట పంచాయితీ సర్పంచ్ రామచంద్రయ్య చేతుల మీదుగా అందజేయడం జరిగినది.ఈ సందర్భంగా 500 మందికి అన్నదానము, పసుపు-కుంకుమ, తీర్థ ప్రసాదాలు ఇవ్వడంజరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు శక్తి కన్నప్ప, శక్తి ముత్తు, శక్తి సుబ్రమణ్యం (శివమణి), శక్తి ఉమాపతి, శక్తి మణి, శక్తి బాబు, శక్తి గోవిందన్, శక్తి కృష్ణన్, శక్తి కుప్పస్వామి, శక్తి యోగానంద మరియు భక్తులు పాల్గొన్నారు.

## బీసీలకు అండ తెలుగుదేశం జెండా

### మాజీ మండల కార్యదర్శి వేణు యాదవ్



ఆగిరిపల్లి ,జులై25 ,ప్రజా పాలన (ప్రతినిధి): రాష్ట్రంలో ఎన్ని రాజకీయ పార్టీలు అధికారంలోకి వచ్చినా,బీసీలకు అండ తెలుగుదేశం జెండా మాత్రమేనని, ఆగిరిపల్లి మండల తెలుగుదేశం పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి శోభనాపురం గ్రామ సర్పంచ్ నక్కనబోయిన వేణు యాదవ్ అన్నారు .మండల కేంద్రమైన ఆగిరిపల్లి లో మంగళవారం విలేకరుల సమావేశంలో వేణు యాదవ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ స్థాపించక ముందు, ఒక్క బీసీ కులానికి చెందిన నాయకుడు కూడా ఆర్థిక, రెవెన్యూ ,హోం మంత్రి గా పదవులు చేపట్టలేదని అన్నారు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ అన్న నందమూరి ఎన్టీ రామారావు 1982 సం,రం లో తెలుగుదేశం పార్టీ స్థాపించి ,అధికారంలోకి వచ్చేవరకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీ కులాలకు అండ లేదని ,రాజ్యసభ సభ్యురాలు గా ఒక బీసీ మహిళ గుండు సుధారాణిని ఆనాడు తెలుగుదేశం పార్టీ అవకాశం కల్పించిందని తెలిపారు .అన్న స్వర్గీయ ఎన్టీఆర్ మండలాలు ఏర్పాటు చేసి, బీసీ కులాలకు పంచాయతీ సర్పంచులు, మండలా అధ్యక్షులు, మండల ,జిల్లా సభ్యులుగా జిల్లా పరిషత్ చైర్మన్లు తదితర పదవులకు రిజర్వేషన్ కల్పించిన ఘనత టిడిపి దేనని అన్నారు. ఆయా బిసి కులాలకు అధికార పదవులు చేపట్టారు అంటే ,అది అన్న ఎన్టి రామారావు పుణ్యమేనని ,టిడిపి ప్రభుత్వంలో నే కల్లుగీత కార్మికులకు (గౌడ కులస్తులు) వారి రక్షణ కొరకు, అభివృద్ధి కొరకు తీసుకున్న చర్యలు అనేకం ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలలో టిడిపి అధ్యక్షులుగా బీసీ కులాల చెందినవారేనన్నారు .ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రాష్ట్ర హోం మంత్రిగా బీసీ (గౌడ) తుడా చైర్మన్ గా బీసీ (యాదవ) తదితర పదవులకు బీసీలకు అవకాశం ఇచ్చారని, బీసీలు అంటేనే టిడిపి ,టిడిపి అంటేనే బీసీలు అని అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, నవ్యాంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత ఐదేళ్ల టిడిపి ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా ఒక బీసీ యాదవ టీటీడీ చైర్మన్ పదవి బీసీ యాదవ ఉపముఖ్యమంత్రి బీసీ గౌడ ఇలా అనేక పదవులు బీసీ కులాలకు ఇచ్చారని అన్నారు ఈరోజు రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం లో టీటీడీ చైర్మన్ దగ్గర నుంచి విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ వరకు అగ్రకులాలకే( రెడ్డి) నని, మచుకైనా ఒక్క బీసీ నాయకుడికి చెప్పుకోదగ్గ పదవి లేదని తెలిపారు. ఇప్పటికీ ఎప్పటికైనా బడుగు బలహీన వర్గాలకు కులాలకు అండ తెలుగుదేశం జెండాని అని అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు పాదయాత్ర కు ఏ గ్రామానికి వెళ్లిన ఏ జిల్లాకు వెళ్లిన జనం బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తో సహా మరియు తెలంగాణ టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ లకు, శ్రీనివాస్ యాదవ్ తదితరులకు తెలుగుదేశం పార్టీయో రాజకీయ జన్మనిచ్చిందని , నూజివీడు నియోజకవర్గంలో ఉన్న అధికార పార్టీ ముఖ్య నాయకుల రాజకీయ జన్మ కూడా టిడిపి లోనేనని ప్రారంభమైనదని వేణు యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు, తోటపల్లి గ్రామ సర్పంచ్ ఆరేపల్లి శ్రీనివాసరావు ,ఈదర గ్రామ సర్పంచ్ దొండపాడు ఏసు పాదం తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సహకారంతో జగనన్న సురక్ష పండుగ



చిత్తూరు జిల్లా : రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక వివరాల మరియు యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీమతి ఆర్కే రోజా సోదరులు వై రాంప్రసాద్ రెడ్డి ఈరోజు బుధవారం విజయపురం మండలం శ్రీరాంపురం సచివాలయం పరిధి నందు జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేవుడు దయతో జగనన్న సహకరితో మీ అందరి ఆశీర్వాదంతో జగనన్న సురక్ష ఒక పండుగ వాతావరణంల ఈరోజు జరుపుకుంటున్న మంటే సంతోషంగా ఉంది ఎందుకంటే మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లాంటి మనసున్న నాయకుడు మన ముఖ్యమంత్రి ఉండడం మన అందరి అదృష్టం అన్నారు. రాజకీయాల్లో గతంలో చూస్తే ఎన్నికలు వచ్చినప్పుడు వాగ్దానాలు చేయడం, ఎన్నికలు అయిపోయిన తర్వాత అరకొర చేసి మమ అనిపించే వారని అన్నారు. ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి ఈ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రైతులకు గానీ మహిళలకు గాని విద్యార్థుల గాని ఆయన చేసిన సేవ ఎంత గొప్పదని తెలిపారు. కరోనా సమయంలో ప్రజలకు మేడిషన్ కిట్స్, వాక్సినేషన్ కిట్స్, మందులు ఇచ్చి రాష్ట్రంలో డబ్బులు కొరత వున్నా సంక్షేమ పథకాలు అందిస్తూ మీ ఆరోగ్యాన్ని కాపాడిన విషయాన్ని గుర్తుచేసుకోవాలని కోరారు.విజయపురం మండలం శ్రీహరిపురం సచివాలయం పరిధిలో అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా అక్షరాల 08 కోట్ల 93లక్షల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు.అంతేకాకుండా ఈరోజు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 250 మందికి ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్స్, ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్లు, హౌసేహోల్డ స్ప్లిటింగ్, ఫ్యామిలీ మెంబెర్స్ సర్టిఫికెట్స్ , ఆధార్ మొబైల్ లింకింగ్, రేషన్ కార్డు చేర్పులు విభజనలు చేసి సర్టిఫికెట్లు, ఇద్దరికి మ్యారేజ్ సర్టిఫికెట్లు బుధవారం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో విజయపురం ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల కో ఆప్షన్ సభ్యులు, రాష్ట్ర డైరెక్టర్లు, ఆలయ కమిటీ సభ్యులు, ఎంపీడీఓ, ఎమ్మార్వో , పరిశీలకులు, స్పెషల్ ఆఫీసర్, మండల అధికారులు, సచివాలయ కన్వీనర్, సచివాలయ సిబ్బంది, వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## రాష్ట్ర మంత్రి ఆర్.కె.రోజా ని కలిసిన సినీ నటి రమ్యకృష్ణ



చిత్తూరు జిల్లా: రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల మరియు క్రీడాశాఖ మంత్రి శ్రీమతి ఆర్.కె.రోజాని ఆమె స్నేహితురాలు, ప్రముఖ సినీ నటి శ్రీమతి రమ్య కృష్ణ మంగళవారం నగరిలోని ఆమె స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించి తిరుగు ప్రయాణంలో నగరిలోని మంత్రి శ్రీమతి ఆర్.కె.రోజా స్వగృహంలో స్నేహపూర్వకంగా కలిశారు. ప్రముఖ సినీ నటి శ్రీమతి రమ్యకృష్ణని సన్మానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పుత్తూరు, నగరి మునిసిపాలిటి, నగరి, పుత్తూరు, వడమాలపేట, నింద్ర, విజయపురం మండలాలకు చెందిన ప్రముఖ నాయకులు ప్రజాప్రతినిధులు వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మున్నేరు వరద ఉద్రతిని పరిశీలించి వృక్షాలను తొలగించిన సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి



పెనుగంచిప్రోలు జులై 26 ప్రజా పాలన ప్రతినిధిమం డల కేంద్రమైన పెనుగంచిప్రోలు మున్నేరు కజ్ వే వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వరద నీటిలో పెద్ద పెద్ద వృ క్షాలు కొట్టుకొని వచ్చి కాజు వే కానాలకు అడ్డుప డగా ఆ ప్రమాదాన్ని గమనించిన నందిగామ ఎసిపి జనా ర్దన్ నాయుడు జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ జాన కిరామ్ పెనుగంచిప్రోలు మేజర్ గ్రామపంచాయ తీ స ర్పంచ్ వేల్పుల పద్మ కుమారి దగ్గర ఉండి అప్ప టిక ప్పుడు జెసిబి ని పిలిపించి స్వయంగా కాజువేకి అడ్డు పడిన భారీ వృక్షాలను తొలగించారువర్షంలో త డు స్తూ పోలీస్ అధికారులు సర్పంచ్ గ్రామాభివృద్ధి కమి టీ చైర్మన్ వేల్పుల రవికుమార్ కష్టపడి చెత్త చెట్లు అ డ్డు లేకుండా తొలగింపజేశారు ఈ సందర్భంగా ఏసిపి జనార్దన్ నాయుడు మాట్లాడు తూ స్థానిక పోలీసులు రెవెన్యూ అధికారులు పంచా యతీ సిబ్బంది అప్రమ త్తంగా ఉండి కాజ్ వే వద్ద ప్రవా హానికి అడ్డుపడే వృ క్షాలను గమనిస్తూ ఉండాలని సూచించారు దిగువ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండా లని ఆయన సూచించారు వృక్షా లను తొలగించేం దుకు తగిన చొరవ చూపిన సర్పంచ్ పద్మకుమారి దంపతులను ఆయన అభినందించారు స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్ మండల సమైక్య అధ్యక్షురా లు కాకాని పద్మ వార్డు సభ్యులు బత్తుల ఆంజనేయు లు యువజన నాయకులు ఓర్సు గోప య్య ముసిబో యిన సైదులు అనిగండ్లపాడు పిఏసిఎ స్ అధ్యక్షులు పిడికిటి కోటేశ్వరావు మండల బీసీ నా యకులు కొత్త పల్లి పెంటయ్య తదితరులు పాల్గొన్నారు

## ఉచిత వైద్య శిబిరాన్నిప్రారంభించిన సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి



గ్రా మపంచాయతీ కార్యాలయం నందు బుధవారం ప్ర భుత్వ హోమియో వైద్యశాలనందిగామ, ప్రభుత్వ ఆ యుర్వేద వైద్యశాల అనిగండ్లపాడు. డాక్టర్ డి దుర్గా మల్లేశ్వర రావు బిహెచ్ఎంఎస్ డాక్టర్ వై ప్రియదర్శిని బిఏఎంఎస్ చే ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గ్రా మపంచాయతీ పరిధిలో ప్రతినెల మూడవ బుధవా రం ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని కా వున గ్రామ ప్రజలు ఈ వైద్య సహాయాన్ని ఉపయోగించుకోవాలని కోరారుఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి శ్యాంబాబు మండల మహిళా సమా ఖ్య అధ్యక్షులు కాకాని పద్మ .తదితరులు పాల్గొన్నా రు

## చొప్పరమెట్లలో గంజాయి విక్రేత అరెస్ట్



ఆగిరిపల్లి, జులై 26, ప్రజా పాలన (ప్రతినిధి):ఎస్సై నంబూరు చంటి బాబు కు రాబడిన సమాచారం మేరకు ఆగిరిపల్లి డిప్యూటీ తాసిల్దార్ పవన్ కుమార్ తో మండల పరిధి చొప్పరమెట్ల గ్రామంలో బుధవారం గంజాయి విక్రతను అరెస్టు చేసి, 1230 గ్రాములు గంజాయి ను స్వాధీనం చేసుకున్నట్లు ఆగిరిపల్లి ఎస్సై నంబూరు చంటి బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చొప్పరమెట్ల గ్రామానికి చెందిన పలగాని కృష్ణారావుకి గత 40 సంవత్సరాలుగా బీడీ త్రాగే అలవాటు ఉండి, మూడు సంవత్సరాల క్రితం విజయవాడ రైల్వే స్టేషన్ వద్ద గంజాయి కొనుగోలు చేసి తాగేవాడని,అప్పటినుండి అది వ్యసనమై పలుమార్లు రైల్వే స్టేషన్ వద్ద నుండి గంజాయి కొనుగోలు చేసి ,చొప్పరమెట్లలో తాగేవాడని తెలిపారు. అకస్మాత్తుగా డబ్బులు అవసరమై విజయవాడ రైల్వే స్టేషన్ లోనే గంజాయిని ఎక్కువ రేటుకి అమ్మాదామని, చెప్పరమెట్ల సెంటర్ వద్ద గంజాయి సంచి తో, బస్సు లేదా ఆటో కొరకు వేచి చూస్తుండగా అతను అరెస్టు చేసి, కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. సదరు ఈ కేసును నూజివీడు రూరల్ సీఐ ఆర్ అంకబాబు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ జూలై 26 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణం లోని తహసీల్దార్ కార్యాలయాన్ని శాసనసభ్యులు డా క్టర్ మొండితోక జగన్ మోహన్ రావు బుధవారం ప రిశీలించారుగత. వారంరోజులుగా కురుస్తున్న వర్షా లకు పైకప్పు నుంచి నీరు రావడంతో ఇటీవల కా ర్యా లయానికి నిర్వహించిన మరమ్మత్తు పనులపై కాంట్రా క్టర్ ను ఎమ్మెల్యే వివరణ కోరారు. అసంపూర్తిగా మి గిలిపోయిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చే యాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు తదుపరి ఇటు వంటి ఘటనలు పునరావృతం కాకుండా మరమ్మత్తు పనులను పర్యవేక్షించాలని అధికారులకు సూచించా రు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రవీంద్ర, ఏఈ ఫణి శ్రీనివా స్, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు

## ఘనంగా 7 రోజు మొహరం వేడుకలు



కారంపూడి..జులై26..ప్రజాపాలన.. ప్రతినిధి: పట్టణంలోని మాచర్ల రోడ్ లోని పెద్ద పీర్ల చావడి వద్ద మరియు వినుకొండ రోడ్ లోని చిన్న పీర్ల చావిడి వద్ద ఘనంగా 7వ రోజు ఉత్సవములు రాత్రి ఘనంగా జరిగాయి అనంతరం పీర్లను ఊరేగింపుగా వచ్చి అగ్నిగుండంలో వెళ్తూ 7వ రోజు పీర్ల పండగ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు ముస్లిం యువత గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో పేదలకు భరోసా: రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి : జగనన్న సురక్ష కార్యక్రమంతో పేద ప్రజలకు భరోసా లభిస్తోందని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 64 వ డివిజన్ కండ్రికలో బుధవారం జరిగిన జగనన్న సురక్ష శిబిరంలో స్థానిక కార్పొరేటర్ యరగొర్ల తిరుపతమ్మ శ్రీరాములు తో కలిసి ఆయన పాల్గొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో 87 శాతం ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని మల్లాది విష్ణు తెలిపారు. అన్ని అర్హతలు ఉండి ధ్రువీకరణ పత్రాలు లేక, సాంకేతిక కారణాల వల్ల పథకాలకు దూరమైన వారికి జగనన్న సురక్ష ద్వారా మేలు చేకూర్చడం జరుగుతోందన్నారు. గత ప్రభుత్వం జన్మభూమి సమావేశాలంటూ అర్జీలు తీసుకుని వాటన్నింటినీ తీసుకెళ్లి స్టోర్ రూంలలో పడవేసిందని గుర్తు చేశారు. కానీ ఈ ప్రభుత్వంలో జనన, మరణ, కుల, ఆదాయ, మ్యారేజీ, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ సహా 11 రకాల ధ్రువీకరణ పత్రాలను ఉ చితంగా అందజేస్తున్నట్లు వెల్లడించారు. సెంట్రల్ నియోజకవర్గంలో అత్యధికంగా అర్జీలు అందిన డివిజన్లలో కండ్రిక కూడా ఒకటని మల్లాది విష్ణు అన్నారు. 64వ డివిజన్లో 1,300 మందికి కుల(371 ఎస్సీ, 60 ఎస్టీ., 433 బీసీ, 133 ఓసీ, 136 మైనార్టీ, తూర్పు కాపు 167)., 1,096 మందికి ఆదాయ., 20 మందికి బియ్యం కార్డులతో పాటు వివిధ రకాల సేవల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు 2,516 సర్టిఫికెట్లు అందజేస్తున్నట్లు చెప్పారు. మరోవైపు రూ.3.50 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ నిధులతో కండ్రిక నుంచి పాతపాడు వరకు 3 కి.మీ. మేర రహదారి నిర్మాణానికి అనుమతులు రాగా.. త్వరలోనే టెండర్లను ఆహ్వానించి పనులు ప్రారంభిస్తామని మల్లాది విష్ణు తెలిపారు. అలాగే కండ్రిక నుంచి ఉడా కాలనీకి కూడా రహదారి మంజూరైందని తెలియజేశారు. ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచన ఉన్న ముఖ్యమంత్రితోనే ఇదంతా సాధ్యమవుతోందని మల్లాది విష్ణు పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఓయూసీడీ శకుంతల, ఈఈ(ఇంజనీరింగ్) శ్రీనివాస్, ఏఎంఓహెచ్ రామకోటేశ్వరరావు, వైసీపీ డివిజన్ కోఆర్డినేటర్ ఎస్.కె. ఇస్మాయిల్, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బందరు తహసీల్దారు కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

మచిలీపట్నం జూలై 26: ప్రజాపాలన :జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశాల మేరకు బందరు తహసీల్దారు కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తహసీల్దారు శ్రీవిద్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజల సౌకర్యార్థం కంట్రోల్ నెంబరు 08672 222251 ఏర్పాటుచేశామన్నారు. ప్రజలకు ఏదైనా అత్యవసర పరిస్థితులు ఏర్పడితే కంట్రోల్ రూమ్ కి ఫోన్ చేసి వివరాలు తెలియపరచాలని ఆమె కోరారు.

# లక్ష్మయ్య వాగుపై వంతెనకు శంకుస్థాపన చేశారు... పనులు చేపట్టడం మరిచారు



కంచికచర్ల జూలై 26 ప్రజాపాలన ప్రతినిధి: మండలం పరిధిలోని చెవిటికల్లు గ్రామం వద్ద లక్ష్మయ్య వాగుకు భారీగా వరదనీరు చేరింది. వాగు పొంగి ప్రవహించ టంతో చెవిటికల్లు వద్ద రోడ్డు పై నాలుగు అడుగుల మేర నీరు ప్రవహించింది. దీంతో గ్రామం నుండి కంచి కచర్ల వైపు రాకపోకలు నిలిచిపోయాయి.ఏ చిన్నపా టి వర్షం కురిసినా తరచూ లక్ష్మయ్య వాగుకు వరద నీరు చేరుతుంది. కొన్నేళ్ళుగా ఈ వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్తులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చే స్తున్నారు. దానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్ని నెలలకు స్పం దించి శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహ నరావు ఎట్టకేలకు మే నెల 8వ తారీఖున అంగరంగ వైభవంగా శంకుస్థాపన చేశారు.త్వరలోనే పనులను ప్రారంభించడం జరుగుతుందని ఆరోజు తెలియజే శా రు. గ్రామ ప్రజలు కళ్ళు తుడవడానికి పనులు ప్రారం భిస్తున్నట్లు సామగ్రిని తీసుకు వచ్చి కొన్ని రోజులు ఉంచి మరల తట్ట బుట్ట చదురుకొని పొవడంపై ప్ర జ ల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కనీ సం ఎమ్మెల్యే శంకుస్థాపన చేసిన పట్టించుకొనే నాథు డే లేకుండా పోయింది. ఆది ఒక్కరికీ ఇద్దరికీ ఉపయో గపడేది అయితే ప్రక్కన పెట్టవచ్చు కాని ఒక గ్రామ ప్ర జలందరికీ ఉపయోగపడే పనులు చేపట్టక పోవడాని ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు. అసలే కృష్ణ నది ఒడ్డున ఉన్న చెవిటికల్లు వర్షానికి గాని,పై నుండి వచ్చే వరదలకు గాని, ప్రాజెక్టు ద్వారా విడుదల అయ్యే నీటి ప్రవాహానికి గాని ఆ గ్రామాన్ని చుట్టూ ముడితే ఆ గ్రా మంలో ప్రజలు బయటకు రావడానికి ఏమాత్రం అవ కాశం లేదు, అని ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చే శారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా తమగో డు ఎవరూ వినిపించుకోవటం లేదని గ్రామస్థులు వి మర్శిస్తున్నారు. క్రితం భారీ వర్షాలు కురిసిన సమ యంలో ఈ వాగుకు భారీగా వరదనీరు వచ్చిన సమ యంలో రోడ్డు దాటుతూ ప్రమాదవశాత్తు వాగులో ప డి 10 ఏళ్ల చిన్నారి మృతి చెందిన విషయం తెలిసిం దే. అప్పట్లో వాగును పరిశీలించిన మంత్రులు కొడాలి నాని పేర్ని నాని, పి అనీల్ కుమార్ యాదవ్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు అ ప్పటి కలెక్టర్ ఇంతియాజ్, ఈ వాగుపై బ్రిడ్జి నిర్మాణా నికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్ప టి వరకు ఏ చిన్నపాటి వర్షం కురిసినా లక్ష్మయ్య వా గుకు వరదనీరు వచ్చి రోడ్డు పై ప్రవహించి తరచూ రా కపోకలకు అంతరాయం కలుగుతూనే ఉంది. కాని ఈ వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం ముందుకు రాలే దని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

## ప్రమాదాలకు నిలయంగా మారినా జుజ్జూరు రోడ్డు



కంచికచర్ల జూలై 26 ప్రజాపాలన ప్రతినిధి.గత వారం రోజులుగా కురిస్తున్న వర్షానికి స్థానిక జుజ్జూరు రోడ్డు లో వర్షం నీరు తో చెరువు ను తలపించిదే విధంగా త యారైంది. నెహ్రూ సెంటర్ నుండి భావనా సెంటర్ వర కు ప్రయణించలంటే నరకానికి దారి వెతుక్కుంటమే నని, ఈ దారిలో ప్రయణించలంటే ప్రాణాలు అరిచేత పట్టుకొని ప్రయణించవలస్సిందే, ఈ రోడ్డు లో మోకా ళ్ళ లోతు గుంటల్లో వాహనదారులు ప్రయాణం ప్రమా దాలకు కేంద్ర బిందువుగా ఏర్పడి, కొంతమంది వ్యక్తు లకు కాళ్ళు చేతులు ఇరిగినవారు మరి కొందరికి దె బ్బలు తలిగినవారు ఎంతోమంది ఉన్నారు. కంచికచ ర్ల ఉరి బయట వరుకు రోడ్డు చేసినవారు ఊరులో రో డ్డు ఆపడానికి గల కారణాలు ఏమిటని ప్రజలు చ ర్చించుకుంటున్నారు. కంచికచర్ల పెద్దాపురం వరకు రోడ్డు నిర్మాణానికి 18 కోట్లు నిధులు మంజూరు చే యడం 2021 లో అప్పటి ఆర్ అండ్ బి మంత్రి తో కలిసి స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగ న్మోహనరావు నెహ్రూ సెంటర్ లో శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత కొంతకాలానికి పెద్దా పురం నుండి రోడ్డు మొదలు పెట్టి కంచికచర్ల అక్షర కాలేజీ వరకు రోడ్డు పూర్తి అయ్యింది. సరిగ్గా అప్పుడే కంచికచర్ల గ్రహణం పట్టింది, ఏమైందో ఏమో కానీ కం చికచర్ల ప్రజలపై కక్ష్య కట్టినట్లుగా మీ చావు మీరు చా వండి అంటు పెద్ద పెద్ద గుంతల్లో తిరిగే మహాభాగ్యని ఇచ్చినారు. కంచికచర్ల నడ్డి బోడ్డున్న నెహ్రూ సెంటర్ నుండి భావనా సెంటర్ వరకు ఉన్న గుంతలు వల్ల ప్ర యాణికులను ఎక్కించుకుని ప్రయాణించడం ప్రమా దకరంగా ఉందని ఆటోడ్రైవర్లు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.పిల్లలను స్కూల్ కి బైక్ పై తీసుకు పోవ డానికి భయపడుతున్న తల్లిదండ్రులు, తమ భార్య పిల్లలను, బైక్ పై తీసుకు వెళ్ళేటప్పుడు ఎక్కడా ఏమీ జరుగుతుందోనని భయం తో ప్రయాణించాల్సి వ స్తుందని ప్రజలు అంటున్నారు.ఈ రోడ్డు ప్రతి రోజూ ప్రజాప్రతినిధులు అధికారులు ప్రయాణం చేస్తున్న వా రికి ఈ రోడ్డు పరిస్థితి ప్రజలు, వాహనదారుల పరిస్థితి తెలిసి కూడా పట్టించుకోకపోవడం వల్ల ప్రజలు ఆగ్ర హం వ్యక్తం చేశారు.ఇకనైనా స్థానిక శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు అధికారులు ఈ రోడ్డు పై దృష్టి సా రించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఇరువురు కుటుంబాలను పరామర్శించిన జ్యోతుల నెహ్రూ



గోకవరం జులై 27 ప్రజా పాలన: మండల కేంద్రమైన గోకవరంలో పలువురి కుటుంబాలను పరామర్శించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ. నియోజవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు టీడీపీ సీనియర్ నాయకులు బత్తుల సత్తిబాబు బావ. కేదారశెట్టి వీరభద్రరావు ఇటీవల కాలం చేసినారు. కేదార శెట్టి కుటుంబ సభ్యులను నెహ్రూ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు. అదేవిధంగా టీడీపీ సీనియర్ నాయకులు చింతల అనిల్ కుమార్ ప్రమాదవశాత్తు గట్టుపై జారీ చెరువులో పడి మరణించడం జరిగింది. చింతల వారి కుటుంబాన్ని నెహ్రూ పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మంగరౌతు రామకృష్ణ, జగ్గంపేట మండల కన్వీనర్ మారిశెట్టి భద్రం, మండల క్లస్టర్ 1 ఇన్చార్జి కన్నబాబు, అడపా భారత్ బాబు, మాజీ జెడ్పిటిసి పాలూరి బోసి బాబు, గునిపె భరత్, పోసిన ప్రసాద్, మండిగ బాలాజీ, గుండా శివప్రసాద్,నలమహారాజు, రాయవరపు శ్రీను, గళ్ళ రాము. కొంగరపు రాజు, మేడిశెట్టి వీరబాబు,చోడిశెట్టి గోపీనాథ్, చీకట్ల రాజు,కారే రాజు,కొలుసు ప్రభాకర్,మింది నరేంద్ర తదితరులు పాల్గొన్నారు

## దీర్ఘకాలిక సమస్యకు ప్రభుత్వ విప్ సామినేని ఉదయ భాను చొరవతో పరిష్కారం



జగ్గయ్యపేట జూలై 26 ప్రజా పాలన ప్రతినిధి:పట్టణం లో 22వ వార్డు నాగమయ్య బజార్ ప్రాంతంలో కొ న్నే ళు గా దీర్ఘకాలికంగా ఉన్న పారిశుద్ధ్య సమస్యకు ఎట్ట కేలకు రాష్ట్ర ప్రభుత్వవిప్,శాసనసభ్యులు సామినేని ఉదయభాను చొరవతో పరిష్కారం లభించింది.స్థాని క జిల్లా పరిషత్ బాలికల హై స్కూల్ వెనక ప్రాంతం లో గత కొన్ని సంవత్సరాలుగా ఆ ప్రాంతానికి చెందిన సుమారు 600 గృహాల నుండి వచ్చే మురుగునీరు, వ్యర్థాలు ఒకే చోట నిలిచిపోయి చెరువు లాగా ఏర్ప డ్డాయి.దీనితో దోమలు విపరీతంగా వృద్ధి చెందడం తో పాటు భరించలేని దుర్వాసనతో ఆ ప్రాంత ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురయ్యారు.ప్రతి ఏటా వర్షా కాలం దోమలు విపరీతంగా చేరి అంటువ్యాధులు ప్రబలుతుండేయి ఇటీవల ఆ ప్రాంతంలో పర్యటించి న ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయ భానుకి స్థానికులు ఆ సమస్యనువివరించారు.దీనితో స్పందించిన ఆయన యుద్ధప్రాతిపదికన 1,50,000 వ్యయంతోఆప్రాంతాన్నిశు భ్రంచేయించారు.ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను గారి ఆదేశాల మేరకు స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,జిల్లా ఒక వక్ఫ్ బోర్డు కార్యదర్శి షేక్ జుబేర్ ఆ పనులను పర్య వేక్షించారు.ప్రత్యేకంగా కాలువ ఏర్పాటు చేయించి సమీపంలో ఉన్న పెద్ద కాలువకు పోయే విధంగా చ ర్యలు తీసుకున్నారు.దీనీతో స్థానిక ప్రజలు హర్షం వ్య క్తం చేశారు ఉదయభానుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలి యజేశారు.

## శ్రీ ప్రతిభ విద్యాలయ స్కూల్లో ఘనంగా కార్గిల్ అమరవీరులకు నివాళులు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో శ్రీ ప్రతిభ విద్యాలయ స్కూల్లో ఘనంగా కార్గిల్ అమర వీరులకు విద్యా సంస్థల అధినేత దాసం శేషారావు ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఉగ్రవాదులతో కలిసి కాశ్మీర్ లోని కార్గిల్ సెక్టార్నీ ఆక్రమించిన పాకిస్తాన్ సైన్యాన్ని ఇండియన్ ఆర్మీ తరిమి కొట్టిందని ఈ యుద్ధంలో అమరులైన జవాన్ల త్యాగాలను స్మరించుకోవాలని ఏటా జూలై 26న విజయ్ దివాస్ ను జరుపుకుంటున్నామని శ్రీ ప్రతిభ విద్యాలయం అధినేత దాసం శేషారావు తెలియజేశారు.భారతీయ సైనికులు ప్రాణానికి తెగించి ప్రాణాలు అర్పించిన భారత సైనికుల ఆత్మకు శాంతి చేకూరాలని మరియు జైహింద్ జై భారత్ అని విద్యార్థిని విద్యార్థులు నినాదాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ,ఏవో నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డు గోతులలో వరి నాట్లు వేస్తూ నిరసన




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :రోడ్డు వేస్తారా గోడ కట్టాలా అంటూ సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ నాయకత్వంలో ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కొసిరెడ్డి గణేశ్వరరావు ఆధ్వర్యంలో రమణయ్యపేట ,గొంటువానిపాలెం మధ్య రోడ్డు గోతులలో వరి నాట్లు వేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఏలేశ్వరం మండలం రమణయ్యపేట గ్రామం నుండి గొంటువానిపాలెం జె.అన్నవరం వరకు రెండు జిల్లాలకు సంబంధించిన ఈ మెయిన్ రోడ్డు గోతులతో ప్రమాదాలు జరగడం వలన ప్రాణాలు అరిచేతిలో పెట్టుకుని ప్రజలు భయభ్రాంతులతో వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.22 కోట్ల రూపాయలు ఈ రోడ్డుకి మంజూరైన కాలాయాపన చేయడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు.ఈ రోడ్డుపై ప్రభుత్వ అధికారులు స్పందించకపోతే రోడ్డుకి అడ్డంగా 10 గ్రామాల ప్రజలతో అడ్డు గోడ కట్టే పరిస్థితి ఏర్పడుతుందని గణేష్ హెచ్చరించారు.

## కూడలి వద్ద రాకపోకలను నిలిపివేసిన సీఐ హనీష్



వీరులపాడు జూలై 26 ప్రజాపాలన ప్రతినిధి: గత వా రం రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్న నేపద్యంలో వైరా యేరు, కట్టలేరు ఉధృతిగా ప్రవహిస్తూ ఉండటంతో బ్రిడ్జి దా ములూరు వద్ద సప్టా పైనుంచి రాకపోకల బంద్ చేసి న సి.ఐ హనీష్ , ఎస్.ఐ సోమేశ్వరరావు మరియు పోలీసు అధికారులుసప్టా కి ఇవతల పక్కన బారికే డ్లు, కంచెలను ఏర్పాటు చేసి పహారాకాస్తూ, ప్రజలను అటుగా వెళ్ళొద్దని సూచిస్తున్నారు.

## లయన్స్ క్లబ్ నేత్రవైద్యశాలను పునః ప్రారంభిస్తున్న సభ్యులు



నందిగామ జూలై 26 ప్రజాపాలన ప్రతినిధి నందిగా మలో లయన్స్ క్లబ్ వారు చాలామందికి గతంలో ఉ చిత గంటి ఆపరేషన్లు సభ్యుల సహకారంతో చేయిం చారు ఇటీవల కాలంలో ఆ సేవలు ఆర్థిక వనరులు దృష్ట్యా కొంతకాలం ఆపివేశారు మరల తిరిగి ప్రారం భించడం కోసం ఆంధ్ర బ్యాంక్ సందులో గల శ్రీ విఘ్నే శ్వర స్వామి వారి దేవాలయంలో ఒక సమావేశం ఏర్పాటు చేశారు మరల తిరిగి ప్రారంభించడం కొరకు నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. అ ధ్యక్షులుగా పులిపాటి శ్రీనివాసు. కార్యదర్శి ఎర్రంరెడ్డి గాంధీ. కోశాధికారి రామిరెడ్డి శ్రీధర్. నియమించడం జ రిగింది.ఈ హాస్పిటల్ నిమిత్తం ఆనాడు పెద్ద మొత్తం లో చందా ఇచ్చి చందోలు శివరామకృష్ణ నే త్రవైద్య శాలగా నిర్మించడం జరిగింది. మరలా తిరిగి ప్రారం భించడం కోసం ఆయనే మరొక ఐదు లక్షలు ఇవ్వ టా నికి ముందుకు వచ్చారు మరలా తిరిగి పునః ప్రారం భోత్సవానికి శ్రీకారం చుడుతున్నారు ఈ కార్యక్రమం లో లైన్స్ క్లబ్ చైర్మన్. చిన్న కొండలరావు. కార్యదర్శి.కే లక్ష్మీకాంత్ గోపు సుబ్ర హ్మణ్యం. కాపా రవీంద్రనాథ్. మందడపు సీతారామయ్య. అమ్మినేని జ్వాలా ప్రసా ద్. తొర్లికొండ సీతారామయ్య. నూకవరపు సాంబశివ రావు. మారం అమరయ్య. మారం వెంకట సత్యనా రాయణ. గోపు నాగలక్ష్మి నారాయణ. చల్ల గాంధీ. ప బ్బతి నరేంద్ర. తదితరులుపాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి ఎల్. ఓ. సీ లబ్ధిదారుడికి అందజేత


P. Rajasekhar Reddy
Secretary to Chief Minister
Government of Telangana

CHIEF MINISTER'S OFFICE

To
The Director,
M/s Nizams Institute of Medical Sciences, Punjagutta, Hyderabad

The Hon'ble Chief Minister desires that the treatment of Smt. V. Rajini, W/o Sri V. Ramesh, Rvinuthala, Bonakal, Khammam Dist. to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.1,25,000/-(Rupees One Lakh Twenty Five Thousand Only)(after submitting the bills).

Necessary action may please be taken for providing treatment to the individuals and send the bills after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

(P. RAJASEKHAR REDDY)

బోనకల్ జూలై 26 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన వట్టికుంట రజనీ భర్త రమేష్ గత కొన్ని రోజుల నుండి తీవ్ర అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు. హైదరాబాద్ హాస్పిటల్ లో అత్యవసర సర్జరీ కొరకు చికిత్స పొందుతున్నారు. వారికి ఆర్థిక ఇబ్బందులు ఉండగా కుటుంబ సభ్యులు గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్ ను ఆశ్రయించగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు సలహా మేరకు హైదరాబాదులోని నిమ్స్ హాస్పటల్ నందు ఎస్టిమేషన్ కాఫీ ద్వారా ఎంపీ నామ నాగేశ్వరావు సిఫారసుతో 1.25 లక్షల రూపాయల ఎల్ ఓ సి ను వారికి అందజేశారు. వట్టికుంట రమేష్ వారి కుటుంబ సభ్యులు గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# భారీ వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి :నియోజకవర్గంలో గత వారం రోజులుగా వర్షాలు వారికి కురుస్తున్నాయి. తుఫాన్ ప్రభావంతో భారీగా వర్షం కురుస్తుంది వాగులు నదులు ప్రవహిస్తున్నాయి .నదిలో ఒక వ్యక్తి కొట్టుకపోయి మృతి చెందారు . వర్షాలు బాగా కురవడంతో పొలాల్లో నీరు చేరింది. అన్నది పొంగి ప్రవహించింది ఈ నది పొంగి నిండి పోవడంతో వాగు దాటడానికి ప్రవర్తన పెంటప్ప అనే వ్యక్తి కొట్టుకపోయి. మృతదేహం తేలింది. పలుచోట్ల ఇండ్లు కూలిపోయాయి. బషీరాబాద్ , కుప్పం కోట ,కొరివిచేడ్ తన గ్రామాలలో ఇల్లు కూలిపోయాయి. అధికార యంత్రాంగం అప్రమత్తమై వివిధ గ్రామాలలో పర్యటించారు. వివరాలు సేకరించి కలెక్టర్ కార్యాలయానికి పంపించారు. రైళ్ల రాకపోకలకు బస్సులో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

## ఎడతెరుపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: మున్సిపల్ చైర్మన్



మధిర జూలై 26 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు ఏటువంటి ఇబ్బందులు కలుగాకుండా మున్సిపల్ రెస్క్యూ టీమ్ సిబ్బందిఅందుబాటులోఉండాలి మున్సిపల్ చైర్పర్సన్ మొండితోక లత మరియు కమీషనర్ రమాదేవి శివాలయం వద్ద ఉధృతం గా ప్రవహిస్తున్న వైరా ఏటిని మరియు రైల్వే అండర్ బ్రిడ్జ్ వద్ద వరద నీరును పరిశీలించిన చైర్ పర్సన్ మరియు కమీషనర్ మున్సిపాలిటీ పరిధిలో కొన్ని రోజుల నుంచి ఎడతెరుపు లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వరద ముప్పు ప్రాంతాలలో మున్సిపల్ సిబ్బంది పగలు, రాత్రి తేడాలేకుండా అందుబాటులో ఉంటూ ప్రజలకు ఏటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా చూసుకోవాలని తెలిపినారు.

## భూగర్భ డ్రైనేజీ శాశ్వత పరిష్కారానికి కృషి: కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్రావు



మేడిపల్లి, జూలై 26 (ప్రజాపాలన ప్రతినిధి) : రామంతాపూర్ డివిజన్లో భూగర్భ డ్రైనేజీ శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పేర్కొన్నారు. ఈమెకు కార్పొరేటర్ అధికారులతో కలిసి డివిజన్లోని ఇందిరానగర్ మెట్ల గల్లి నుండి మార్కండేయ స్వామి గుడి వరకు ఉన్న డ్రైనేజ్ లైన్ దయా పెంచి శాశ్వతంగా డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని కార్పొరేటర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ రవీందర్, సూపర్వైజర్ కిషన్, డివిజన్ అధ్యక్షులు బండారు వెంకటరావు, రామంతపూర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు పూస సత్యనారాయణ, వెంకటాద్రి, డివిజన్ నాయకులు పడిగెం నాగేష్, అల్లాడి నిరంజన్ గౌడ్, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా వీర్లపల్లి శంకర్



ప్రజాపాలన ప్రతినిధి కొందుర్గు: కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కొందుర్గు మండల పరిధిలో పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన వారి ఇండ్లు కూలిపోవడంతో దిక్కుతోచని పరిస్థితిలో ఉన్న కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అండగా నేనున్నానంటూ అభయాస్తాన్ని అందిస్తూ ఇల్లు కూలిపోయిన ప్రతి పేదవారికి పదివేల రూపాయలతో పాటు 17 రకాల నిత్యవసర వస్తువులను పంపిణీ చేస్తున్నారు కొందుర్గు మండల కేంద్రం దళిత వాడకు చెందిన కడిగళ్ల దాసు, జిల్లెల్ల భాస్కర్, తోమాల దావీద్, లతోపాటు చాకలి సువర్ణ, మంగలి నర్సమ్మ, చెరుకుపల్లికి గ్రామానికి చెందిన జాకారం పెంటమ్మ,లకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోర్గే.నరేందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వారికి డబ్బులు అందజేశారు. ఈ సందర్భంగా విల్లపల్లి శంకర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తెస్తే ఈ విధంగా నష్టపోయిన ప్రతి ఒక్క కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించి ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులే నేటికీ ప్రజలు కష్టాల బారిన పడకుండా ఉన్నాయి ప్రజల గుండెల్లో ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ నిలిచి ఉందని ఆయన తెలియజేశారు కాంగ్రెస్ పార్టీకి మళ్లీ పూర్వ వైభవం తీసుకువస్తే ప్రజలకు ఎలాంటి కష్టం జరగకుండా చూసుకునే బాధ్యత నాది అని అన్నారు ఈ కార్యక్రమంలో రవి, ఇసాక్ ,యాదయ్య, జాగారం శేఖర్, అశోక్ రమేష్ ,అమృతయ్య, శేఖర్, గోవర్ధన్ గౌడ్, మల్లయ్య, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మండలం పరిధిలోవర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సిలార్ సాహెబ్ ఎంపీడీఓ



మధిర రూరల్ జూలై 26 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో అన్ని గ్రామాల ప్రజలుజిల్లాలో మరో మూడు రోజులు రెడ్ అలెర్ట్బారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశంమండలం లో వాగుల ఉధృతిని నిరంతరం పర్యవేక్షిస్తున్న ఎంపీడీఓ మండలంలో నాలుగు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మధిర మండల ఎంపీడీఓ షేక్ సిలార్ సాహెబ్ తెలిపారుమండలలో కట్టలేరు, వైరా నది, వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి అని వర్షాల వల్ల రహదారులపై అడ్డంగా నీరు పారే ప్రాంతాలను గుర్తించి ప్రమాద తీవ్రతను బట్టి ప్రజలు రహదారి దాటకుండా జాగ్రత వహించాలి అని సూచించారు. ముఖ్యంగా వర్షాలకు కొత్త నీరు ప్రవహించే వాగులు, వంపులు, కాలువలు వంటి ప్రదేశాల్లో చేపలు పట్టే జాలర్లు, యువకులు సాహసాలు చేస్తారని, విద్యార్థులు ఆయా ప్రాంతాలను చూడడానికి వస్తుంటారన్నారు. అలాంటప్పుడే ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కు వగా ఉంటుందని పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వర్షాలు పడుతున్న సమ యంలో పాత ఇళ్లు కూలిపోయే అవకాశం ఉందని వాటిని గుర్తించి ముందస్తు జాగర్తలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.. గ్రామ సర్పంచులు,గ్రామ పంచాయతీ కార్యదర్శులు, పంచాయితీ సిబ్బంది రాత్రి సమయాల్లో సైతం చురుకుగా ఉండాలని సూచించారు.

# వినాయకుడి గుడిలో అన్నదానం



మధిర జూలై 26 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు మెయిన్ రోడ్ లోని వినాయక గుడి వద్ద అన్నదాన కార్యక్రమంలో భాగంగా కొత్తూరు గురు వెంకటేశ్వర్లు, శ్రీదేవి ల కుమార్తె కొత్తూరు పరిణితి పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాలలో కల్లా అన్నదానం మిన్న అని అన్నదాతలను అభినందించారు. ప్రతి ఒక్కరూ పుట్టినరోజు పెళ్లిరోజు సందర్భంగా వినాయకుని గుడి వద్ద అన్నదాన కార్యక్రమంనకు ఆర్థిక సహకారం అందించవలసినది గా కోరారు. ఈకార్యక్రమంలో పూజారి రవి శాస్త్రి, వలిశెట్టి శ్రీనివాసరావు, కోనా జగదీష్ గురు వెంకటేశ్వర్లు, శ్రీదేవి, పరిణితి, నాగేశ్వరరావు, బాలు, గౌస్, కృష్ణవేణి పాల్గొన్నారు.

## రామంతాపూర్లో ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పాదయాత్ర



మేడిపల్లి, జూలై 26 (ప్రజాపాలన ప్రతినిధి): రామంతాపూర్ డివిజన్లో ప్రజా సమస్యలపై ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఉప్పల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి 17వ రోజు తన పాదయాత్రను నిర్వహించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా జోరుగా హుషారుగా ఎమ్మెల్యే పాదయాత్రను కొనసాగించారు. ఈ మేరకు డివిజన్లోని రామంతాపూర్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ఎదురుగా నెహ్రూ నగర్, ప్రిన్స్ స్టన్ కాలేజ్ లైన్ , శారద నగర్, ఆర్టీసీ కాలనీ, ఎండోమెంట్ కాలనీ, ఓల్డ్ రామంతాపూర్, కృష్ణ హొటల్ చౌరస్తా, భరత్ నగర్,కాలనీ , బస్తీలలో ప్రజా ఆదరణతో పాదయాత్రను నిర్వహిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కాలనీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎండి ముస్తాక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్, లేతాకుల రఘుపతి రెడ్డి, గరికె సుధాకర్, కృష్ణారెడ్డి, జెసిపి రాజు, సూరం శంకర్, చాంద్ పాషా, మంజుల, సంధ్యారాణి స్థానిక బస్తీ,కాలనీల వాసులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకోబోయిన మహిళను కాపాడినఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం



మధిర రూరల్ జూలై 26 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు స్థానిక పట్టణంలో బ్రిడ్జి పైనుండి వైరా నదిలో దూకెందుకు ప్రయత్నించిన మహిళ. ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం తోటరాములపాడు గ్రామానికి చెందిన మస్తాన్ భార్య జైనబి కుటుంబ కలహాల నేపథ్యంలో మధిర వచ్చి రాయపట్నం బ్రిడ్జి మీద ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించగా ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం డాక్టర్ దోర్నాల జ్యోతి రామకృష్ణ ఆర్ టి వి రిపోర్టర్ రాజేష్ చూసి తనను రక్షించి మధిర టౌన్ పోలీసు వారికి తెలియజేయడం జరిగింది. అసలే మాటలు సరిగా రాక నత్తితోఇబ్బంది పడుతున్న జైనాబి భర్త మస్తాన్ పెట్టే చిత్రహింసలు భరించలేక ముగ్గురు పిల్లలను అనాధలుగా చేసి చనిపోవాలనీ నిర్ణయించుకుని మధిరకు వచ్చింది. ఇట్టి కేసును సీరియస్ గా తీసుకున్న ట్రైనీ ఐపీఎస్ అవినాష్ కుమార్ కుటుంబీకులకు సమాచారం అందించి వెంటనే రావలసిందిగా తెలియజేశారు.

## మండల పరిధిలో ప్రజలందరికీ పోలీస్ శాఖ విజ్ఞప్తి



మధిర రూరల్ జూలై 26 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో అన్ని గ్రామాల ప్రజలందరికీ పోలీస్ శాఖ వారి విజ్ఞప్తి ప్రజలందరూవర్షాల నేపథ్యంలో ప్రజలకు అప్రమత్తత అవసరంమధిర రూరల్ ఎస్సై ఎండి ఉఫాతుల్ రఫీగత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు బోనకల్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సబ్ఇన్స్పెక్టర్ ఎండి ఉఫాతుల్ రఫీసూచించారు. వాగులు వంకలు పొంగిపొర్లి చెరువులు కుంటలు నిండుకుండ లాగా ఉన్నాయిా కావున ప్రమాదకరంగా ఉన్న చెరువులు, కుంటల వద్దకు పిల్లలు,యువత ఎవరూ చెరువుల చేపల వేటకు వెళ్ళొద్దు అని అన్నారు. ఆయా గ్రామాల సర్పంచులు చెరువుల వద్ద మరియు వాగుల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు. వర్షానికి ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి మట్టి ఇండ్లు కూలిపోయే అవకాశం ఉంటుందని అందులో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సెల్ఫీ మోజులో పడి ప్రాణాలు కోల్పోవద్దు అని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తక్షణ సహాయం కోసం కు డయల్100 సమాచారం ఇవ్వాలని కోరారు. వర్షాల దృష్ట కరెంటు స్తంభాల దగ్గర కు ఎవరు వెళ్లకూడదని అన్నారు. రోడ్ల పైన ఎలాంటి చెట్లు పడిన పోలీస్ శాఖ వారికి సమాచారం అందించాలని సూచించారు.

## నూతన బాధ్యతలు తీసుకున్నరూరల్ ఎస్సై ఎండి రఫీ సన్మానించిన సిపిఐ నాయకులు



మధిర జూలై 26 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో రూరల్ పోలీస్ స్టేషన్ కి ఎస్సై గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై ఎండి రఫీని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసిన సిపిఐ జిల్లా సమితి సభ్యులు చావా మురళీకృష్ణ పేరుమలపల్లి ప్రకాష్ రావు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ సిపిఐ మధిర మండల కార్యవర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ మల్లారం వార్డ్ మెంబర్ షేక్ నాగుల్ మీరా ఏ ఐ ఎస్ ఎఫ్ ఐ నాయకులు కొంగర నరేంద్ర తదితరులు ఎస్సై కి అభినందనలు తెలియజేయడం జరిగింది.

## అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

### కార్పొరేటర్ చేతన హరీష్



మేడిపల్లి, జూలై 26 (ప్రజాపాలన ప్రతినిధి): హబ్సిగూడ డివిజన్లో జరుగుతున్న అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని స్థానిక కార్పొరేటర్, బిజెపి జిహెచ్ఎంసి ఫ్లోర్ సెక్రెటరీ కక్కిరేణి చేతన హరీష్ అధికారులకు సూచించారు. ఈ మేరకు కార్పొరేటర్ అధికారులతో కలిసి డివిజన్లోని నవరంగూడ, కామాక్షపురంలో పర్యటించారు. వర్షాకాలం వరదల వల్ల ఏర్పడిన గుంతలను రోడ్డును పరిశీలించి వెంటనే రిపేరు చేయవలసిందిగా అధికారులకు తెలిపారు. అదేవిధంగా నవరంగూడ కమ్యూనిటీ హాల్ రిపేర్ పనులు, రోడ్డు ప్యాచ్ వర్క్ పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఉప్పల్ మున్సిపల్ డీఈ నాగమణి,జలమండలి ఏఈ రవీందర్, కిషన్, హబ్సిగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, బిజెపి సీనియర్ నాయకురాలు రంగమ్మ ,హరిబాబు, తుమ్మల రవి ,గోరేటి రఘు గౌడ్, స్థానికులు కైసర్ ,అబ్బు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: బోనకల్ ఎస్సై బొల్లెద్దు సాయికుమార్



బోనకల్, జూలై 26 ప్రజాపాలన ప్రతినిధి: మండలంలో నాలుగు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై బొల్లెద్దు సాయికుమార్ తెలిపారు. మండలంలో వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, వర్షాల వల్ల రహదారులపై అడ్డంగా నీరు పారే ప్రాంతాలను గుర్తించి ప్రమాద తీవ్రతను బట్టి ప్రజలు రహదారి దాటకుండా జాగ్రత వహించాలి అని సూచించారు. ముఖ్యంగా వర్షాలకు కొత్త నీరు ప్రవహించే వాగులు, వంపులు, కాలువలు వంటి ప్రదేశాల్లో చేపలు పట్టే జాలర్లు, యువకులు సాహసాలు చేస్తారని, యువకులు ఆయా ప్రాంతాలను చూడడానికి వస్తుంటారన్నారని, అలాంటప్పుడే ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కు వగా ఉంటుందని కావున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని, తక్షణ సహాయం కొరకు 100కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. వర్షాలు పడుతున్న సమ యంలో పాత ఇళ్లు కూలిపోయే అవకాశాలు ఉంటా యని అటువంటి ఇళ్లలో నివసించేవారు అప్రమతంగా ఉండాలని, విద్యుత్ స్తంభాల వద్దకు ఎవరు వెళ్లకూడదని, ప్రధాన రహదారులపై ఎలాంటి చెట్లు పడిపోయిన పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని, గ్రామపంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు గ్రామాల్లో ఉధృతంగా ప్రవహిస్తున్న చెరువులు, వాగుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఎస్సై సాయికుమార్ ఈ సందర్భంగా

# తెలుగులో కూడా

## క్యాచీగా "జైలర్" ఫస్ట్ సింగిల్.!

సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా మిల్కీ బ్యూటీ తమన్నా హీరోయిన్ గా దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించిన లేటెస్ట్ సాలిడ్ యాక్షన్ డ్రామా "జైలర్" కోసం అందరికీ తెలిసిందే. మరి మేకర్స్ పాన్ ఇండియా రిలీజ్ కి సిద్ధం చేస్తున్న ఈ సాలిడ్ చిత్రం నుంచి తమిళ్ వెర్షన్ లో వచ్చిన రెండు పాటలు సాలిడ్ హిట్ కాగా ఇక తెలుగు వెర్షన్ సాంగ్స్ కూడా మేకర్స్ రిలీజ్ చేస్తున్నారు. మరి ఈరోజు అయితే మేకర్స్ సినిమా చార్ట్ బస్టర్ కావాలయ్యా తెలుగు వెర్షన్ 'కావాలి' ని మన టాలీవుడ్ హల్క్ రానా దగ్గుబాటి చేతుల మీదగా లాంచ్ చేశారు. మరి తెలుగు వెర్షన్ లో కూడా ఒరిజినల్ లానే చాలా పర్ఫెక్ట్ గా ఉందని చెప్పాలి. మెయిన్ గా సింధూజ శ్రీనివాసన్ వోకల్స్ ఈ సాంగ్ చాలా క్యాచీ గా మత్తుగా ఉందని చెప్పవచ్చు. మొత్తానికి అయితే తెలుగులో కూడా ఈ సాంగ్ హిట్ అయినట్టే అని చెప్పాలి. అనిరుద్ మంచి జాగ్రత్తలు తీసుకొని తలవైర్ ఫస్ట్ సాంగ్ ని మంచి ఫుట్ ఫుట్ తో డెలివరీ చేసాడు.




## "బ్రో" చిత్రానికి టికెట్స్ బుకింగ్స్ ఓపెన్!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, సుప్రీం హీరో సాయి ధరమ్ తేజ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఫాంటసీ కామెడీ ఎంటర్టైనర్ బ్రో చిత్రం జులై 28, 2023 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో గ్రాండ్ గా రిలీజ్ కానుంది. కేతిక శర్మ, ప్రియా ప్రకాష్ వారియర్ లు లేడీ లీడ్ రోల్స్ లో నటించిన ఈ చిత్రానికి ప్రముఖ నటుడు, దర్శకుడు సముద్ర ఖని దర్శకత్వం వహించారు. లేటెస్ట్ న్యూస్ ఏంటంటే, ఈ చిత్రం కి సంబందించిన అడ్వాన్స్ బుకింగ్స్ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఓపెన్ అయ్యాయి. మ్యూజికల్ సెన్సేషన్ థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం థియేటర్ల లో ఎలాంటి రెస్పాన్స్ ను సొంతం చేసుకుంటుందో చూడాలి.


## భోళా శంకర్ కోసం ఈ హీరోనా..




మెగాస్టార్ చిరంజీవి హీరోగా మెహర్ రమేష్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న మూవీ భోళా శంకర్. తమిళ్ హిట్ మూవీ వేదాళం రీమేక్ గా ఈ చిత్రాన్ని సిల్వర్ స్క్రీన్ పై ఆవిష్కరిస్తునన్నారు. కంటెంట్ ని మెగాస్టార్ ఇమేజ్ కి తగ్గట్లుగా మార్పులు చేసి అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనర్ గా ఈ చిత్రాన్ని ప్రేక్షకులకి అందించేందుకు ప్రయత్నం జరుగుతోంది. ఇదిలా ఉంటే ఇప్పటికే భోళా శంకర్ నుంచి వచ్చిన సాంగ్స్, టీజర్ ప్రేక్షకులకి బాగా కనెక్ట్ అయ్యాయి. బాస్ లో ఒకప్పటి గ్రేస్ మరల భోళా శంకర్ లో కనిపిస్తుందనే మాట మెగా అభిమానుల నుంచి వినిపిస్తోంది. ఈ చిత్రంలో తమన్నా మెగాస్టార్ కి జోడీగా నటిస్తోంది. కీర్తి సురేష్ చెల్లెలు పాత్రలో కనిపించబోతోంది. అక్కినేని హీరో సుశాంత్ కీర్తి సురేష్ కి జోడీగా నటిస్తున్నాడు. మెగాస్టార్ లోని కామెడీ టచ్ ని ఈ మూవీలో మెహర్ రమేష్ పూర్తిగా వాడుకుంటున్నాడు. ఆగష్టు 11న ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రం రిలీజ్ కాబోతోంది. ఏకే ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై అనిల్ సుంకర భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఏజెంట్ లాంటి డిజాస్టర్ తర్వాత అని నుంచి రాబోతున్న మూవీ ఇదే కావడం విశేషం. ఇక ఈ సినిమా ట్రైలర్ లాంచింగ్ కి డేట్ ఫిక్స్ చేశారు. జులై 27న 4:05 గంటలకి ట్రైలర్ రిలీజ్ చేయబోతున్నారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ చేతుల మీదుగా ఈ ట్రైలర్ రిలీజ్ జరగబోతుందని చిత్ర యూనిట్ అధికారికంగా కన్ఫర్మ్ చేసింది. తండ్రి సినిమాకి సంబందించిన ట్రైలర్ కొడుకు చేతుల మీదుగా రిలీజ్ చేయడం అంటే నిజంగా చెర్రీకి అది పెద్ద ఎచీవ్మెంట్ అని చెప్పాలి. కచ్చితంగా ఈ విషయాన్ని చరణ్ గర్వంగా చెప్పుకుంటారు. మెగా అభిమానులు కూడా ఈ సినిమా కోసం వేయికళ్ళతో ఎదురుచూస్తున్నారు. ట్రైలర్ ఎలా ఉండబోతోంది అనే ఆసక్తి అందరిలో నెలకొంది. రీమేక్ మూవీ అయిన కూడా మెగాస్టార్ బ్రాండ్ పడిన తర్వాత ఆ కథ షేప్ పూర్తిగా మారిపోతుంది. ఇప్పుడు భోళా శంకర్ కి కూడా అదే క్రేజ్ ఉంది. ఈ మూవీకి మహత్ స్వర సాగర్ సంగీతం అందిస్తున్నారు. మణిశర్మ తరహాలోనే ఇప్పుడు అతని కొడుకు కూడా మెగాస్టార్ కి భోళా శంకర్ తో బెస్ట్ ఆల్బమ్ ఇచ్చారని చెప్పాలి. వాల్తేర్ వీరయ్య లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత మెగాస్టార్ చిరంజీవి నుంచి ఆరు నెలల గ్యాప్ లోనే భోళా శంకర్ రావడం నిజంగా విశేషమని చెప్పాలి.

## పెళ్లి పీటలు ఎక్కిన సెన్సేషనల్ మూవీ హీరోయిన్

మలయాళ సూపర్ హిట్ మూవీ ఒరు అదార్ లవ్ తో హీరోయిన్ గా అందరికి పరిచయం అయిన ముద్దుగుమ్మ ప్రియా ప్రకాష్ వారియర్. ఆ సినిమాలో ప్రియా వారియర్ తో పాటు మరో హీరోయిన్ కూడా ఉంది. ఆమె మరెవ్వరో కాదు నూరీన్ షరీఫ్. మొదట ఈమెనే మెయిన్ హీరోయిన్ గా చూపించారట. కానీ వింక్ బ్యూటీ అనూహ్యంగా తెరపైకి రావడంతో ఆమె పాత్ర నిడివి పెంచారని అప్పుడు ప్రచారం జరిగింది. ఒరు అదార్ లవ్ సినిమాను తెలుగు లో లవర్స్ డే అనే టైటిల్ తో రిలీజ్ చేయడం జరిగింది. ఒరిజినల్ భాషలోనే కాకుండా అన్ని భాషల్లో కూడా ఈ సినిమా నిరాశపరిచింది. దాంతో హీరోయిన్ నూరీన్ షరీఫ్ గురించి పెద్దగా ప్రచారం జరగలేదు. అయినా కూడా కొన్ని సినిమాల్లో కనిపించిన ఈ అమ్మడు తాజాగా పెళ్లి పీటలు ఎక్కింది. క్యూట్ అందాలతో ఒరు అదార్ లవ్ లో ఆకట్టుకున్న ముద్దుగుమ్మ నూర్ షరీఫ్ ను చాలా మంది అభిమానించారు. అయితే అదృష్టం కలిసి రాకపోవడంతో మలయాళంతో పాటు ఇతర భాషల్లో కూడా ఈ అమ్మడికి ఆశించిన స్థాయి లో ఆఫర్లు రాలేదు. దాంతో ఈమె మెల్లగా ఇండస్ట్రీకి దూరం అవ్వాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఈమె తిరువనంతపురంలో పెళ్లి పీటలు ఎక్కింది. నూర్ షరీఫ్ పెళ్లి చేసుకున్న ఫహీమ్ జాఫర్ కూడా ఇండస్ట్రీకి చెందిన వ్యక్తే. నటుడు మరియు స్క్రీన్ ప్లే రైటర్ అయిన ఫహీమ్ తో నూర్ షరీఫ్ చాలా కాలంగా ప్రేమలో ఉంది. ఇద్దరి కుటుంబ సభ్యులు కూడా ఒప్పుకోవడం తో పెళ్లి చేసుకున్న ఈ జంట ఫోటోలు వీడియోలు సోషల్ మీడియాలో షేర్ చేయడంతో అవి కాస్త వైరల్ అయ్యాయి. ఈ పెళ్లికి ఒరు ఆదార్ లవ్ చిత్ర యూనిట్ సభ్యులు మరియు నటీ నటులు పలువురు హాజరు అయ్యారు. అంతే కాకుండా తెలుగు తో పాటు పలు భాషల్లో నటించి మెప్పించిన ముద్దుగుమ్మ శరణ్య మోహన్ కూడా ఈ పెళ్లి వేడుకలో సందడి చేశారు. నూర్ షరీఫ్ పెళ్లికి హాజరైన సెలబ్రెటీలు ఆ ఫోటోలు



వీడియోలను షేర్ చేశారు.

## విమానంలో ఆకతాయి చెంప పగులకొట్టిన నటి



తెలుగు ప్రేక్షకులకు నటి శ్రీసుధ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. చాలా సినిమాల్లో చిన్న చిన్న పాత్రల్లో కనిపించడం ద్వారా గుర్తింపు దక్కించుకుంది. అంతే కాకుండా ఆ మధ్య ఒక వివాదం కారణంగా వార్తల్లో నిలిచింది. తనకు ఆఫర్ ఇస్తానంటూ మోసం చేశాడని ఇండస్ట్రీకి చెందిన ప్రముఖ వ్యక్తిపై ఆరోపణలు చేయడంతో వార్తల్లో నిలిచింది. ఆ విషయం పక్కన పెడితే తాజాగా శ్రీసుధ మరోసారి వార్తల్లో నిలిచింది. ఈసారి తనను విమానంలో ఇబ్బంది పెడుతున్న వ్యక్తి గూబ పై ఒక్కటి కొట్టడం ద్వారా ఈమె గురించి చర్చ మొదలైంది. విమానంలో ఎదురైన చేదు అనుభవంను గురించి శ్రీసుధ సోషల్ మీడియా ద్వారా షేర్ చేసుకుని తన ఆవేదనను తెలియజేసింది. విమానంలో ప్రయాణిస్తున్న సమయంలో వెనుక ఉన్న వ్యక్తి పదే పదే ముందు ఉన్న నా కాలును తన్నుతూ ఉన్నాడు. పలు సార్లు చెప్పినా.. అక్కడ ఉన్న సిబ్బందికి చెప్పినా కూడా అతడి పద్ధతి మారలేదు. దాంతో అతడిని కొట్టాను అంటూ శ్రీ సుధ స్వయంగా చెప్పుకొచ్చింది. అతడు ఎవరు.. ఏ విమానంలో ఎప్పుడు జరిగింది అనే విషయం చెప్పలేదు. కానీ సోషల్ మీడియాలో తనకు జరిగినట్లుగా చాలా మందికి ఇలాంటి అనుభవాలు జరుగుతున్నట్లుగా ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. అలాంటి ఆకతాయిలకు ఇలాగే బుద్ధి చెప్పాలి అంటూ కొందరు ఆమెను సమర్థిస్తే చిన్న విషయానికి పబ్లిసిటీ కోసం పెద్దదిగా చేస్తున్నారా అంటూ ట్రోల్స్ చేస్తున్నారు. మొత్తానికి శ్రీ సుధ మరోసారి వార్తల్లో నిలిచింది.

## యూఎస్ లో ఆస్కార్ విజేతను కలిసిన కమల్ హాసన్!

కోలీవుడ్ స్టార్ హీరో కమల్ హాసన్ ఇండియన్ 2లో కథానాయకుడిగా మరియు ప్రభాస్ కల్కి 2898 ADలో విలన్‌గా నటిస్తున్నారు. ఇటీవల, అతను తన రాబోయే సైన్స్ ఫిక్షన్ ప్రాజెక్ట్ కల్కి 2898 ADని ప్రచారం చేయడానికి శాన్ డియాగో కామిక్ కాన్ 2023కి హాజరయ్యాడు. USAలో ఉన్న సమయంలో, కమల్ హాసన్ భారతీయుడు, అవ్వై షణ్ముగి (తెలుగులో భామనే సత్యభామనే) మరియు దశావతారం చిత్రాలలో తన లుక్స్‌పై పనిచేసిన ఒక ముఖ్యమైన వ్యక్తిని కలిశారు. ఆ వ్యక్తి మరెవరో కాదు, స్టార్ ట్రెక్ మరియు రాకీ ఫ్రాంచైజీలలో పనిచేసినందుకు ప్రసిద్ధి చెందిన ఆస్కార్ విజేత అమెరికన్ మేకప్ ఆర్టిస్ట్ మైఖేల్ వెస్ట్‌మోర్. 40 ఏళ్లుగా పరిచయమున్న ఇద్దరు పాత మిత్రులు కలిసి తమ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. వారి సమావేశం కి సంబందించిన చిత్రాలు ఆన్‌లైన్‌లో షేర్ చేయడం జరిగింది. అవి కొద్ది సేపటికే వైరల్‌గా మారాయి. కమల్ హాసన్ డ్రీమ్ ప్రాజెక్ట్ మరుదనాయగం కోసం వెస్ట్‌మోర్ కూడా టీమ్ లో భాగం కావడం గమనించదగ్గ విషయం. ఇది చాలా కాలం క్రితం ఆగిపోయింది.



"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

మాస్టర్ కీ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989